## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:250 | శుక్రవారం ఏప్రిల్ 10, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఈసారి బెంగాల్ అంతటా 'నందిగ్రామ్' ఫలితమే: మోదీ

- అభివృద్ధికి ఆటంకం: దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్నా, టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ పురోగతిని అడ్డుకుంటోందని ఆరోపించారు.
- చొరబాటుదారులు: సామాన్యుల ఉద్యోగాలను తొలగించి చొరబాటుదారులకు అవకాశం కల్పిస్తున్నారని విమర్శించారు.
- అవినీతి: యువతకు వ్యతిరేకంగా టీఎంసీ చేసిన పాపాలు వందేళ్లయినా చెరిగిపోవని వ్యాఖ్యానించారు.



పశ్చిమబెంగాల్‌లోని హల్దియాలో ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ(వీశీసఱ) పాల్గొన్నారు. ఈసందర్భంగా మోదీ మాట్లాడుతూ తృణమూల్ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 5ఏళ్ల క్రితం నందిగ్రామ్‌లో మమతా బెనర్జీ ఓటమిని గుర్తు చేస్తూ.. ఈసారి బెంగాల్ అంతటా అదే ఫలితం వస్తుందని ధీమా వ్యక్తంచేశారు.
"బెంగాల్ మార్పును కోరుకుంటోంది. ఈ క్రమంలో భాజపా(దీజీూ) భారీ విజయాన్ని మనం తప్పకుండా చూస్తాం. నందిగ్రామ్‌లో 5ఏళ్ల క్రితం ఏం జరిగిందో ఇప్పుడు.. భవానీపుర్‌తో పాటు మొత్తం బెంగాల్‌లోనూ అదే ఫలితం వస్తుంది. పేజి 2లో ▶

## ఇల్లు, కారు లేవు..

### మమతా బెనర్జీ వద్ద ఉన్న బంగారం ఎంతంటే?



2లో..

## పట్టాదారు పాస్ పుస్తకాలను ఇక ఎవరూ తారుమారు చేయలేరు: సీఎం చంద్రబాబు



2లో..

## జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



2లో..

## కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులు త్వరగా పూర్తిచేయాలి: సీఎం రేవంత్

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని 3 బ్యారేజీలకు మరమ్మతులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆయన సూచించారు. కాళేశ్వరం మరమ్మతులపై నీటి పారుదలశాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు సమావేశానికి హాజరయ్యారు.
"బ్యారేజీల మరమ్మతులకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. వీలైనంత త్వరగా పనులు వేగవంతం చేయాలి. ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలి. ఏజెన్సీలన్నింటినీ అప్రమత్తం చేసి పనుల్లో వేగం పెంచాలి. వర్షాకాలానికి ముందే పరీక్షలు, నమూనాల సేకరణ పూర్తి చేయాలి. సీడబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, నీటిపారుదలశాఖ, డిజైన్ కన్సల్టేషన్స్‌తో బృందం ఏర్పాటు చేయాలి. ప్రతి పనిలో సీడబ్ల్యూసీ సభ్యులు ఉండేలా చూడాలి.



2లో▸

# ఆ మాట అసెంబ్లీలో మీరెందుకు చెప్పలేదు?:

## మంత్రి పొంగులేటిని ప్రశ్నించిన హరీశ్‌రావు

హైదరాబాద్: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్‌తోపాటు తనపై మంత్రి పొంగులేటి చేసిన ఆరోపణలపై హరీశ్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. "మా మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని మా అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో సీఎం చెప్పారు. అనుమతులు లేకుండా నడుపుతున్నారని రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారు. అంటే సీఎం చెప్పింది తప్పా.. మంత్రి పొంగులేటి చెప్పింది తప్పా.. అదేంటో తెలియాలి. నాలుగు శాఖల అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చారు. నీ కంపెనీకి మైన్ లేదని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు. సీఎం తప్పు చెప్పారని మంత్రి పొంగులేటి ఎందుకు చెప్పలేదు. నువ్వు పొంగులేటి కాదు.. పొంగులూటి. రెండున్నరేళ్లుగా ఎందుకు భూమిని స్వాధీనం చేసుకోలేదు.



# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం



- రాజకీయాల్లో నిఖార్సయిన నేత
- జీవన్‌రెడ్డిని ప్రశంసించిన కెటిఆర్
- జగిత్యాలలో జీవన్‌తో భేటీ

ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్దాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినవి గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. 2 లో

## ఏప్రిల్ 23న సమ్మెకు వెళ్లే అవకాశం: తెలంగాణ ఆర్టీసీ జేఏసీ



2లో..

## తండ్రి ఆచూకీ తెలియకముందే.. సీఎం పదవి కోసం సంతకాల సేకరణ: జగన్‌పై అచ్చెన్నాయుడు ఫైర్



2లో..

# బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి:-జర్పుల లక్ష్మి-తిరుపతి



**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 09:డిండి :-**
తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ నాయకుడు, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన లంబాడ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ,సామాజిక న్యాయం పాటించే క్రమంలో బాలు నాయక్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడం అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. అత్యంత వెనుకబడిన మరియు గిరిజన జనాభా అధికంగా కలిగిన మారుమూల దేవరకొండ నియోజకవర్గం నుంచి ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన బాలు నాయక్,అట్టడుగు స్థాయి నుండి నాయకుడిగా ఎదిగారని కొనియాడారు.తొలుత ఎంపీటీసీగా ప్రస్థానాన్ని ప్రారంభించి,మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.రెండుసార్లు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించిన బాలు నాయక్‌కు పరిపాలనా పరంగా మరియు రాజకీయ పరంగా అపారమైన అనుభవం ఉందని,అది రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో బలాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.గత పది సంవత్సరాల కాలంలో దేవరకొండ ప్రాంతం ఘోరమైన నిర్లక్ష్యానికి గురైందని,గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బాలు నాయక్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఈ ప్రాంతంలో అభివృద్ధికి పునాదులు పడ్డాయని జరుపుల లక్ష్మి వివరించారు.ఆ రోజుల్లోనే నియోజకవర్గంలోని ప్రతి మారుమూల తండాకు రోడ్డు సౌకర్యం,విద్యుత్ సరఫరా మరియు తాగునీరు అందించి గిరిజన ప్రాంతాల రూపురేఖలను బాలు నాయక్ మార్చివేశారని గుర్తు చేశారు.బడుగు బలహీన వర్గాల గొంతుకగా నిలిచే బాలునాయక్ మంత్రి పదవి ఇచ్చి ఆయన సేవలను రాష్ట్రస్థాయిలో వినియోగించుకోవాలని జర్పుల లక్ష్మీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# నెల్లూరు ప్రజలకు ఆర్టీసీ జోనల్ చైర్మన్ బంపర్ ఆఫర్

### జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి

**నెల్లూరు, ఏప్రిల్ 9, జనసముద్రం జిల్లాప్రతినిధి.**
నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఎన్ సురేష్ రెడ్డి గురువారం ఆర్టీసీ బస్టాండ్లో తన కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజల కోసం వచ్చే నాలుగు నెలల్లో 100 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులో తెస్తామన్నారు. అంతవరకు ఈనెల 11 నుంచి శ్రీ శక్తి బస్సులను టౌన్ సర్వీసులుగా నడుపుతాను ఆయన ప్రకటించారు. ప్రతి పది నిమిషాలకు బస్సు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నెల్లూరు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ తో సహా పలువురు, ఆర్టీసీ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకు లు పాల్గొన్నారు.





## మాజీ శాసనసభ్యులు రేగాను అభినందించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నేత రాకేష్ రెడ్డి.



**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**
బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పుట్టిన రోజు సందర్భంగా వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి
భగవంతుని శుభాశీస్సులతో ప్రజా దీవెనలతో పార్టీ అధినేతల అనుగ్రహంతో ప్రజా జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలనివారు మనసారా ఆకాంక్షిస్తూ శ్రీ రేగా. కాంతారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పట్టాదారు పాస్ పుస్తకాలను ఇక ఎవరూ తారుమారు చేయలేరు: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి
బాపట్ల: బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని సూరేపల్లిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే.. పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నట్లు తెలిపారు. భూమి అనేది ఆస్తి మాత్రమే కాదని.. జీవనాధారం, భద్రత, గౌరవమని పేర్కొన్నారు. "మీ సమస్యలు పరిష్కరించడానికే ఇక్కడికి వచ్చాను. పట్టాదారు పాస్‌పుస్తకం ఇచ్చినప్పుడు మీలో కలిగిన సంతోషం చూసి నా జన్మ ధన్యమైంది. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఎంత విధ్వంసం అవ్వాలో అయింది. వైకాపా ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తాం. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి.. వాటిని ఇప్పుడు దారిలో పెడుతున్నాం.
గత ప్రభుత్వంలో మీ భూమిపై కన్నేశారు. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు తెరలేపారు. పట్టా పుస్తకంపైన జగన్ ఫొటో వేసుకున్నారు. ఆస్తి మీది.. ఫొటో ఆయనది. గత పాలకులు చేసిన అక్రమాలు, పాపాలు వెంటాడుతూనే ఉన్నాయి. గత పాలకులు చేసిన పనులు చూసి నాకే మతిపోయింది. నూటికి 90 శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవి. మీకు భూ హక్కు ఇచ్చే బాధ్యత తీసుకోవాలని అప్పుడే సంకల్పించాను. 1.12 కోట్ల పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాను. 16,816 గ్రామాలు రీ సర్వే చేయాలి. 21.23 లక్షల కొత్త పాస్ పుస్తకాలు మీకు ఇచ్చాం. జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తాం. ఇంకా 80 లక్షల పాస్ పుస్తకాలు ఇవ్వాలి.
మీకు ఇచ్చే పాస్ పుస్తకాలను ఎవరూ తారుమారు చేయలేరు. కరెన్సీకి వాడే సాంకేతికతే పట్టాదారు పాస్ పుస్తకాలకు వాడాం. మీ ముందు సర్వే చేయించి రికార్డు చేస్తాం. ఈకేవైసీ చేశాకే.. పట్టాదారు పాస్ పుస్తకం ఇస్తాం. భూ యజమాని సమక్షంలో మొత్తం ప్రక్రియ నిర్వహిస్తున్నాం. రూపాయి కూడా అవినీతి లేకుండా పాస్ పుస్తకాలు ఇవ్వాలనేది నా ఆలోచన. రికార్డులు ట్యాంపర్ కాకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీ తెచ్చాం. పుస్తకాలపై క్యూఆర్ కోడ్ ఇచ్చాం. మీ భూమి వేరే ఎవరూ రిజిస్ట్రేషన్ చేసుకోకుండా రికార్డులకు డిజిటల్ లాక్ చేసుకునే అవకాశం కల్పించాం. భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపిస్తున్నాం" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఈసారి బెంగాల్ అంతటా 'నందిగ్రామ్' ఫలితమే: మోదీ

మొదటిపేజీ తరువాయి
ఇవి సాధారణ ఎన్నికలు కావు. అభివృద్ధికి, బెంగాల్ చరిత్రను తిరగరాయడానికి ఎంతగానో తోడ్పడతాయి. భారత్ ఎంతో వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధి విషయంలో అడ్డుపడుతోంది. ప్రైవేటు సెక్టార్లలో సామాన్యులను ఉద్యోగాల నుంచి తొలగించి చొరబాటుదారులకు అవకాశం కల్పిస్తోంది. భాజపా అధికారంలోకి రాగానే రాజ్యాంగం ప్రకారం టీఎంసీ చేసిన మోసాలను బయటకు తీస్తాం. బెంగాల్ యువతకు వ్యతిరేకంగా తృణమూల్ చేసిన పాపాలు వందేళ్లు గడిచినా తొలగిపోవు" అని మోదీ వెల్లడించారు.
కర్ణాటకలో ట్రెక్కింగ్.. మరో కేరళ అమ్మాయి మిస్సింగ్
డబుల్- ఇంజిన్ సర్కార్
"ఒక్కసారి డబుల్- ఇంజిన్ సర్కార్ అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ ఇక్కడ అమల్లోకి వస్తాయి. అవి ప్రతిఒక్కరికీ ఉపయోగపడేవే. బెంగాల్ ప్రజలకు ఆరు హామీలు ఇస్తున్నాను.
భాజపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల భయాలను పూర్తిగా తొలగించి నమ్మకాన్ని కలిగించడంతో పాటు చట్టబద్ధమైన పాలనను కొనసాగిస్తాం.
భాజపా ప్రభుత్వంలో పని చేసే యంత్రాంగం ప్రజలకు కచ్చితంగా జవాబుదారీగా వ్యవహరిస్తుంది.
అన్యాయం జరిగిన ఆడబిడ్డల కేసులను రీఓపెన్ చేస్తాం. అవినీతికి సాయం చేస్తున్న చట్టాలను రూపుమాపుతాం.
తృణమూల్ ప్రభుత్వంలో కుంభకోణాలు, అవినీతి చేసిన వారందరినీ జైలుకు పంపిస్తాం. అది మంత్రులైనా, వారి వాచ్‌మెన్‌లైనా సరే..
శరణార్థులకు రాజ్యాంగం ప్రకారం ప్రత్యేక హక్కులను కలిగిస్తాం. కానీ చొరబాటుదారులను మాత్రం దేశం నుంచి తరిమికొడతాం.
ఒక్కసారి భాజపా అధికారంలోకి రాగానే 7వ వేతన కమిషన్‌ను అమల్లోకి తీసుకొస్తాం" అని హామీ ఇచ్చారు.

# ఇల్లు, కారు లేవు..

## మమతా బెనర్జీ వద్ద ఉన్న బంగారం ఎంతంటే?

మొదటిపేజీ తరువాయి



దాదాపు పదిహేనేళ్ల పాటు పశ్చిమ బెంగాల్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు మమతా బెనర్జీ (మీుఎీుు దీుఅవతీయవవ). అయినప్పటికీ ఎంతో నిరాడంబర జీవితం గడుపుతూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పటికీ తనకు సొంత ఇల్లు, భూమి కూడా లేదని ఆమె వెల్లడించారు. త్వరలో జరగబోయే బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో (ఔవర్ దీవఅస్త్రుశ్రీ చాంంవఎఎశ్రీఎ జుశ్రీవవ్‌ఱశీఅం) భవానీపూర్ నుంచి పోటీ చేస్తోన్న దీదీ.. బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అఫిడవిట్ దాఖలు చేయడంతో ఆమె ఆస్తుల వివరాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి.

**దీదీ ఆస్తుల వివరాలిలా..**
నామినేషన్ పత్రాల్లో మమతా బెనర్జీ దీదీ తెలిపిన వివరల ప్రకారం.. కాళీఘాట్‌లోని 30బీ హరీశ్ ఛటర్జీ వీధిని తన అడ్రస్‌గా పేర్కొన్నారు. అయితే, ఆ ఇల్లు ఆమె పేరు మీద రిజిస్టర్ అయి లేదు. ఆమె పేరున వ్యవసాయ భూమి, స్థలం గానీ, నివాస సంబంధిత ఆస్తులు గానీ లేవు. కనీసం వ్యక్తిగత వాహనం కూడా లేదట.
చేతిలో రూ.75,700 నగదు ఉన్నట్లు దీదీ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఆమె పేరుపై రెండు బ్యాంకు ఖాతాలు ఉన్నాయి.
వీటిలో ఒకటి పర్సనల్ అకౌంట్ కాగా.. అందులో రూ.12,36,209 ఉన్నట్లు మమత తెలిపారు. రెండోది ఎన్నికల సంబంధిత ఖర్చుల కోసం తీసుకున్న బ్యాంకు ఖాతా. అందులో రూ.40వేలు మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారు.
బ్యాంకు డిపాజిట్లు, నగదు, బంగారు ఆభరణాలు అన్నీ కలిపి ఆమె చరాస్తుల విలువ రూ.15.37లక్షలుగా ఉంది. గత ఐదేళ్లలో దీదీ ఆస్తులు తగ్గడం గమనార్హం. 2021లో ఆమె చరాస్తుల విలువ రూ.16.72లక్షలుగా ఉంది.
మమతా బెనర్జీ వద్ద కేవలం 9.75 గ్రాముల బంగారం ఉంది. 2021లో దాని విలువ రూ.88,837 కాగా.. ప్రస్తుతం పసిడి విలువ భారీగా పెరగడంతో రూ.1.75లక్షలకు పెరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తనకు రూ.40,600 టీడీఎస్ రిఫండ్ వచ్చినట్లు మమత తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. రాయల్టీలు, బ్యాంకు వడ్డీలే తన ప్రాథమిక ఆదాయ వనరుగా వెల్లడించారు.
మమతా బెనర్జీ 1970లో దేశబంధు శిశు శిక్షాలయ నుంచి మాధ్యమిక విద్యను పూర్తి చేశారు. 1974లో గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్నారు. కలకత్తా యూనివర్సిటీ నుంచి పీజీ పూర్తి చేశారు. దీదీపై ఇప్పటివరకు ఎలాంటి కేసులు లేవు.

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

మొదటిపేజీ తరువాయి
ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులు.. కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరపున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా.. బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్లాంటిదంటే.. కేసీఆర్ రూ.70 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు.. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది.

# జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

మొదటిపేజీ తరువాయి
ఖమ్మం,: కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు.
అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిర నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# ఏప్రిల్ 23న సమ్మెకు వెళ్లే అవకాశం: తెలంగాణ ఆర్టీసీ జేఏసీ

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఈ నెల 13 తర్వాత సమ్మెపై స్పష్టత ఇస్తామని తెలంగాణ ఆర్టీసీ జేఏసీ నేతలు తెలిపారు. 13న లేబర్ కమిషనర్, ఆర్టీసీ యాజమాన్యంతో చర్చిస్తామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. ఇప్పటికే సమ్మె నోటీసు ఇచ్చామని గుర్తుచేశారు. ఏప్రిల్ 23న సమ్మెకు వెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి దేనికైనా సిద్ధమని చెప్పారు.

## తండ్రి ఆచూకీ తెలియకముందే.. సీఎం పదవి కోసం సంతకాల సేకరణ: జగన్‌పై అచ్చెన్నాయుడు ఫైర్

మొదటిపేజీ తరువాయి
అమరావతి: దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారో చెప్పాలని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓ వైపు వైఎస్ ఆచూకీ తెలియక అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం పాకులాడుతారా? అని ప్రశ్నించారు. ఏం జరిగిందో నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాల సేకరణ చేస్తారా? అని విమర్శించారు.
"అప్పుడు రిలయన్స్ ఏజెన్సీలపై దాడి చేయించారు. మళ్లీ అదే రిలయన్స్‌ను మంచి చేసుకుని రాజ్యసభ స్థానాలిచ్చారు. చాలామంది సీనియర్ నాయకులు అనేక రకాలుగా మాట్లాడారు. వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని సాక్షాత్తూ బొత్సనే మాట్లాడారు. సభ్య సమాజంలో ఎవరూ ఇలాంటి పనులు చేయరని అనుకున్నాం. ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే.. ఆ పదవి కోసం ఏమైనా చేస్తారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మలచుకుని ఎలా ప్రవర్తించారో చూశాం. తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు ఎలా సేకరించారో చూశాం" అని అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు.

## కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులు త్వరగా పూర్తిచేయాలి: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి
బ్యారేజీల మరమ్మతులకు సంబంధించి డిజైన్‌లు, డిసెంబర్‌లోపు చేయాల్సిన పనులపై పూర్తి షెడ్యూల్ సిద్ధం చేయాలి. నిధుల కొరత రానివ్వం.. పనుల్లో జాప్యం జరగడానికి వీల్లేదు. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపులు ఏర్పాటు చేయాలి. పనులు ప్రారంభమయ్యాక స్వయంగా వచ్చి పరిశీలిస్తా"అని సీఎం అన్నారు.

# ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలం లో కలుపుట గురించి జరిగిన సమావేశంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

భద్రాచలం తెలంగాణ టూరిజం గెస్ట్ హౌస్ నందు తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఐక్యవేదిక వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలుపుట గురించి మీడియా సమావేశంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు , రాష్ట్ర తెలంగాణ ఎంప్లాయిస్ (౧+జుజీూజ) సెక్రటరీ జనరల్ ౿ రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు

ఆంధ్రాలో కలిసిన 5 గ్రామ పంచాయతీ లను తిరిగి తెలంగాణలోని భద్రాచలంలో కలపాలని , ప్రస్తుత పార్లమెంటు సమావేశా ల్లో బిల్లు పెట్టాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు, రాష్ట్ర



తెలంగాణ ఎంప్లాయిస్ (౧+జుజీూజ) సెక్రటరీ జనరల్ ౿ రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు గారు, భద్రాచలం మేజర్ సర్పంచ్ పూనెం కృష్ణ , భద్రాచలం ఉద్యోగ నాయకులు, పట్టణ ప్రముఖులు, విలీన ఐదు పంచాయతీల యువకులు, ప్రజలు పాల్గొన్నారు...స్థానిక ఎమ్మెల్యే ఇతర ప్రముఖులు మాట్లాడుతూ భద్రాచలం చుట్టూ ఎటు చూసినా రెండు కిలోమీటర్ల పరిధిలో ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కావడంతో భద్రాచలం అభివృద్ధికి ఇబ్బందిగా మారింది. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి ఐదు



గ్రామ పంచాయతీలను భద్రాచలంలో కలపాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ కు సరిహద్దు ప్రాంతం కావడంతో అభివృద్ధికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. భద్రాచలంలో కలిపినట్టు అయితే విస్తీర్ణంతో పాటు అభివృద్ధి కూడా జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కారం. దుర్గారావు, నిట్టా రాజు, ఇనమల అశోక్, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంధ సంస్థలు, ఆదివాసీ సంఘాల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, ఆంధ్రా ప్రాంతం ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

జానంపేట గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అమూల్యమని కొనియాడారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని, సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఎమ్మెల్యే పాయం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి తాతారావు, ప్రభుత్వ అధికారులు కొమరం భీమ్ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం జొన్నల కొనుగోలు విషయములో రైతులకు న్యాయం చేయరా ?

- **మొక్కజొన్న పంట పండించడమే రైతులకు శాపమా ?**
- **బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 09(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క్వింటాకు రూ.2400 చెల్లిస్తామని ప్రకటించిందని అన్నారు

రైతులు నెలల పాటు ఇల్లు విడిచి రాత్రింబవళ్లు కష్టపడి పండించిన పంటను అమ్ముకునే సమయంలో కొనుగోలు కేంద్రాల్లో గోన సంచులు రైతుల పోలాల వద్దకు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎల్కతుర్తి భీమదేవరపల్లి మండలాలకు కలిపి ఒకే కొనుగోలు కేంద్రాన్ని ఎల్కతుర్తిలో ఏర్పాటు చేయడంతో భీమదేవరపల్లి




రైతులు దూర ప్రయాణం చేసి మరింత కష్టాలు పడాల్సి వస్తోందని తెలిపారు.మార్కెట్ యార్డ్‌కు మొక్కజొన్న తీసుకురావడంలో డంప్ చేయడం మళ్లీ నింపి కాంట వేయడం వంటి ప్రక్రియల్లో అదనపు ఖర్చులు భారం అవుతున్నాయని తెలిపారు.గోన సంచులు ఇవ్వడంలో విఫలమవడంతో రైతులు చివరికి దళారులను ఆశ్రయించాల్సి వస్తోందని వారు క్వింటాకు కేవలం రూ.1700 మాత్రమే చెల్లిస్తున్నారని విమర్శించారు.రైతులకు అందని గోన సంచులు దళారులకు ఎలా అందుతున్నాయో అనుమానాలు వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల సిబ్బంది దళారులు కుమ్మక్కై రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితుల వల్ల 100 క్వింటాళ్ల మొక్కజొన్న పండించే రైతు సుమారు రూ.70000 వరకు నష్టపోవాల్సి వస్తోందని తెలిపారు.తక్షణమే అధికారులు స్పందించి రైతుల పొలాల వద్దకే గోన సంచులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మరోవైపు అకాల వర్షాల భయంతో రైతులు నిద్ర లేకుండా పంట అమ్ముడయ్యే దాకా ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం జొన్నల కొనుగోలు విషయములో న్యాయంగా ఉండాలని లేదంటే రైతులతో కలిసి రాస్తారోకో చేస్తమని హెచ్చరించారు

# కార్మికుల ఆరోగ్యం కోసం టీజీ ఎఫ్ డీసీ చర్యలు



- **వలస కూలీల వైద్య శిబిరానికి మంచి స్పందన**
- **ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 9**

తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ (టీజీ ఎఫ్ డీసీ ) ఆధ్వర్యంలో నీలగిరి ప్లాంటేషన్ లలో పనిచేసే వలస కూలీల ఆరోగ్యం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ అన్నారు. గురువారం కోటపల్లి మండలం లోని బావన్ పల్లి గ్రామ సమీపంలో టీజీ ఎఫ్ డీసీ నీలగిరి ప్లాంటేషన్ లో పని చేస్తున్న వలస కూలీలకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడారు. కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి సహకారం తో నిర్వహించిన ఈ శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ వైద్య శిబిరం లో కూలీలకు వైద్య చికిత్స లు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అందరికీ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ హెల్త్ సూపర్ వైసర్ ఇందిర,
సీ హెచ్ ఓ రమ్య
ఎంపీహెచ సంధ్యారాణి, తిరుపతమ్మ, సుధాకర్, ఖలీల్ ఆశా కార్యకర్తలు భారతి, మల్లేశ్వరి, పుష్ప, టీజీ ఎఫ్ డీసీ సిబ్బంది శ్రీనివాస్, రాజేష్, లచ్చన్న, ఓదెలు, సంజీవ్, రఫీ, ఖాదర్ లు పాల్గొన్నారు

# సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులు వేగవంతం చేయాలి,

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 9, 2026:**

సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ లతో కలిసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఎల్.పి.జి. సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు, పైప్‌లైన్ సహజ వాయువు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, అనుమతుల



ప్రక్రియను సరళీకరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులకు సంబంధించిన అనుమతులను 24 గంటలలో మంజూరు చేసే విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, ఆలస్యం అయితే 'డీమ్డ్ పర్మిషన్' గా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు సంబంధించిన రెంటల్/లీజ్ ఛార్జీలను తాత్కాలికంగా మాఫీ చేయడం జరిగిందని, పనుల వేగవంతానికి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలకు 24 గంటల పని సమయం, శబ్ద కాలుష్యం నిబంధనలను పాటించేలా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పి.ఎన్.జి.,



ఎల్.పి.జి. మధ్య సమన్వయాన్ని పౌరసరఫరాల శాఖ సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు నిరంతర ఇంధన సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో గంజాయి సేవిస్తున్న ఇద్దరు అరెస్ట్



**ఎల్కతుర్తి ఏప్రిల్ 09(జనసముద్రం)**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో గురువారం ఉదయం పోలీసులు గంజాయి సేవిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు.శ్రీ సత్యసాయి ఫంక్షన్ హాల్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం, ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఖాళీ ప్రదేశంలో అనుమానాస్పదంగా కూర్చున్న ఇద్దరిని గమనించారు. వారి వద్ద పొగ వస్తుండటంతో తనిఖీ చేయగా, వారు గంజాయి సేవిస్తున్నట్టు గుర్తించారు.అరెస్ట్ అయిన కరీంనగర్ జిల్లా



రేకుర్తి గ్రామానికి చెందిన దుర్గం కృష్ణకుమార్, సిద్దిపేట జిల్లా లక్షెంపురం గ్రామానికి చెందిన భోనగిరి సాయికిరణ్‌గా గుర్తించారు.వారి వద్ద నుంచి సుమారు 80 గ్రాముల గంజాయి (దాని విలువ సుమారు ?4,000) స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా రెండు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పులి రమేష్ తెలిపారు.

# ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సింగరేణి బొగ్గు ఇసుక లారీలు...

- **మణుగూరు--మంగపేట--ములుగు రహదారిపై ప్రమాదాల పర్వం.**
- **అతివేగం, ఓవర్‌లోడ్, మద్యం మత్తులో డ్రైవింగ్‌తో వణుకుతున్న ప్రయాణికులు.**
- **గోదావరి ఇసుక ఉన్నా అనుమతుల లోటుతో నిర్మాణ పనులు స్థంభనం.**
- **మైనింగ్, రవాణా శాఖల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా ఒకవైపు సింగరేణి బొగ్గు లారీలు, మరోవైపు ఇసుక లారీలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారగా, ఇసుక కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మణుగూరు నుంచి బిటిపిఎస్‌కు బొగ్గు తరలించే లారీలు, అలాగే ములుగు--మంగపేట ప్రాంతాల్లో ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు అతివేగంతో, ఓవర్‌లోడ్‌తో, మద్యం మత్తులో నడుస్తుండటంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది.ఫిట్నెస్ లేని వాహనాలు రోడ్లపై విర్రవీగుతుండగా, బొగ్గు లారీల నుంచి ఎగిరిపడే ధూళి, రాళ్లు ఇతర వాహనదారులకు గాయాలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా మణుగూరు--మంగపేట--ములుగు--అశ్వాపురం రహదారి ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఓవర్‌టేక్‌లతో ఎదురెదురుగా వచ్చే వాహనాలపైకి దూసుకువస్తున్న లారీలు ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి.ఇక మరోవైపు, పినపాక నియోజకవర్గంలో గోదావరి ఇసుక విరివిగా అందుబాటులో ఉన్నప్పటికీ, మైనింగ్ శాఖ నిర్లక్ష్యం వల్ల అనుమతులు ఆలస్యమవుతున్నాయి. దీంతో ఇందిరమ్మ




ఇండ్లు, వివిధ కాంట్రాక్ట్ పనులు, గృహ నిర్మాణాలు నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. కొద్దిపాటి ఇసుక ర్యాంపులకే పరిమితమవడంతో లారీలు భారీగా క్యూ కడుతూ ట్రాఫిక్ సమస్యలు మరింత పెరుగుతున్నాయి.మండల వారీగా ఇసుక ర్యాంపులను అనుమతించి ప్రారంభిస్తే ప్రజలకు ఇసుక సులభంగా అందుబాటులోకి రావడంతో పాటు రవాణా ఖర్చులు తగ్గుతాయని, ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

సింగరేణి యాజమాన్యం కేవలం ఉత్పత్తిపైనే దృష్టి పెట్టి ప్రజల భద్రతను విస్మరిస్తోందని, అలాగే మైనింగ్ శాఖ నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇసుక కోసం అల్లాడాల్సి వస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత శాఖలు మేల్కొని:
ఫిట్నెస్ లేని వాహనాలపై చర్యలు తీసుకోవాలని
ఓవర్‌లోడ్, అతివేగంపై కఠిన నియంత్రణ విధించాలని
ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని
పినపాక నియోజకవర్గంలో మండల వారీగా ఇసుక ర్యాంపులను అనుమతించాలని
ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.
ప్రజల ప్రాణ భద్రత, నిర్మాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 9, 2026:**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు, మూత్రశాలలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో ఏమైనా మరమ్మతులు ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, వేసవి అయినందున ఆరోగ్యం దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి,

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 9, 2026:**





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు అరైవ్- అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్, రవాణా, విద్య వైద్య, రహదారులు భవనాల శాఖల అధికారులతో అరైవ్ - అలైవ్ కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రహదారి భద్రతపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరిగిందని, ఆయా జిల్లా అధికారుల అధ్యక్షతన కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ నెల 13వ తేదీన గ్రామ స్థాయిలో రహదారి భద్రతను బలోపేతం చేసేందుకు గ్రామ రహదారి భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలని, ఈ కమిటీలకు సర్పంచ్ చైర్మన్‌గా, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, యువత సభ్యులుగా వ్యవహరిస్తారని, గ్రామాల్లో రహదారి భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బోర్‌వెల్స్ మూసివేత, రహదారుల పక్కన పొదల తొలగింపు, బ్లైండ్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, గ్రామస్థాయిలో రహదారి భద్రత ప్రచారం కోసం వాట్సాప్ గ్రూపుల ఏర్పాటు చర్యలు చేపట్టాలని తెలిపారు. 14వ తేదీన డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రహదారి భద్రతపై ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని, మండల స్థాయిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, జీబ్రా క్రాసింగ్స్ పునరుద్ధరణ చేపట్టాలని తెలిపారు. 15వ తేదీన జిల్లా వ్యాప్తంగా పిల్లలకు మైనర్ డ్రైవింగ్, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పాఠశాలల వద్ద రహదారి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ బస్సులు, ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై సూచనలు చేయాలని తెలిపారు. 16వ తేదీన సోషల్ మీడియా ద్వారా రహదారి భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, డ్రైవర్లలో చూపు సమస్యలు ఉన్న వారిని గుర్తించడం, వాహన భీమా, రిజిస్ట్రేషన్ పత్రాల తనిఖీ, భారీ లోడ్ వాహనాల పర్యవేక్షణ, వాహనాలకు రియర్ వ్యూ మిర్రర్లు తప్పనిసరి చేయడం, డ్రైవర్లకు యూనిఫారం పాటించడంపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. 17వ తేదీన "గోల్డెన్ అవర్ రెస్పాన్స్ ట్రైనింగ్" కార్యక్రమం నిర్వహించాలని, వాలంటీర్లు, ప్రజలకు రహదారి ప్రమాదాల సమయంలో తక్షణ స్పందన, ప్రమాదంలో గాయపడిన వారిని సమయానికి రక్షించే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 18న "జీరో ఎన్ఫోర్స్‌మెంట్ డే"గా పాటించాలని, రహదారి భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని, పాఠశాల బస్సుల తనిఖీలు నిర్వహించాలని, పాఠశాల పరిసరాల్లో భద్రతా చర్యలు మెరుగుపరచడం, జిల్లా వ్యాప్తంగా స్పీడ్ లిమిట్స్ అమలు చేయడం, అవసరమైన చోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా అధికారులు ఈ కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి, ప్రజల ప్రాణ రక్షణకు కట్టుబడి పని చేయాలని తెలిపారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంచిర్యాల జిల్లాలో అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వం చేపట్టిన అరైవ్- అలైవ్ కార్యక్రమాన్ని కార్యచరణ ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల డి సి పి ఎ.భాస్కర్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవార్డులకు జిల్లా కలెక్టర్ సహకారమే మూలం.

- ఆసుపత్రుల్లో ఎన్నో సవాళ్లకు పరిష్కారం చూపిన కలెక్టర్.
- ఏజెన్సీ ప్రాంత వైద్య సేవల్లో ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా భద్రాద్రి జిల్లా.
- ధన్యవాదాలు తెలిపిన ఆసుపత్రి సూపరింటెండెంట్లు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర స్థాయిలో ప్రదానం చేసిన అవార్డుల్లో సుమారు 20 శాతం అవార్డులు జిల్లా టీవీవీపీ ఆసుపత్రులకు దక్కిన సందర్భంగా ఆయా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు నేడు పాల్వంచలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

నాటి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ నుండి నేటి జిల్లా కలెక్టర్ అంకిత్ వరకు సంపూర్ణ మద్దతు, సహకారం వల్లనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని సూపరింటెండెంట్లు స్పష్టం చేశారు. వివిధ సమావేశాల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు సూచించిన అంశాలను ముందుండి అమలు చేయడంలో కలెక్టర్ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఆయన ముందడుగు, నిరంతర సహకారం సిబ్బందికి నైతిక బలం ఇచ్చి మెరుగైన ఫలితాలు సాధించడానికి దోహదపడిందన్నారు. సమయానుకూల ప్రణాళిక, ప్రోత్సాహం సిబ్బందిలో వృత్తి పట్ల నిబద్ధత పెంపొందించగా, ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ దూరప్రాంతాల్లో ఆరోగ్య సేవలు, వసతులు, ప్రమాణాల మెరుగుదలకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ, చొరవ చూపినట్లు పేర్కొన్నారు. గత ఒకటిన్నర సంవత్సరంగా దూరప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి విస్తృత చర్యలు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో రక్త నిల్వ కేంద్రాల స్థాపన, ఆపరేషన్ థియేటర్ల అభివృద్ధి, నిపుణులైన వైద్యులను ప్రోత్సాహకాలతో నియామకం, డయాలిసిస్ కేంద్రాల ఏర్పాటు, ఓ పి డి మరియు ఆపరేషన్ థియేటర్ పరికరాల సమీకరణ, డిజిటల్ ఎక్స్-రే, ఈసీజీ యంత్రాల ఏర్పాటు, ఆసుపత్రుల మరమ్మత్తులు, పునరుద్ధరణ, సీసీ కెమెరాలు, తాగునీటి సౌకర్యాలు, డైట్, శానిటేషన్ సదుపాయాలు, వార్డుల్లో ఏసి లు, కూలర్లు తదితర మౌలిక వసతులు మెరుగుపరచబడినట్లు వివరించారు.

ఈ చర్యల ఫలితంగా అవుట్‌పేషెంట్, ఇన్‌పేషెంట్ రోగుల సంఖ్య గణనీయంగా పెరిగి, ఆసుపత్రుల్లో పడకలు సరిపోని స్థితి ఏర్పడినట్లు తెలిపారు. ప్రసవాలు, శస్త్రచికిత్సలు భారీగా పెరిగి, టోటల్ నీ రీప్లేస్‌మెంట్, ల్యాపరోస్కోపిక్ వంటి స్పెషాలిటీ సేవలు విజయవంతంగా నిర్వహించబడుతున్నట్లు పేర్కొన్నారు. క్లిష్ట కేసులను స్థానికంగానే నిర్వహించడం వల్ల రిఫరల్ కేసులు గణనీయంగా తగ్గినట్లు తెలిపారు.

ఈ కృషికి రాష్ట్ర ప్రభుత్వం నుండి గతం లో సైతం గుర్తింపు లభించడంతో పాటు ×, ఐటిడిఏ పిఓ రాష్ట్ర టీవీవిపి కమిషనర్, ఆరోగ్య కార్యదర్శి, ఆరోగ్య మంత్రి తదితర ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు అందినట్లు తెలిపారు. స్థానిక శాసన సభ్యులు కూడా తెలంగాణ శాసనసభలో ఈ సేవలను అభినందించడం చారిత్రాత్మక ఘట్టం గా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని ఆసుపత్రుల సూపరింటెండెంట్లు జిల్లా కలెక్టర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్లు డాక్టర్ రామకృష్ణ, రామ్ ప్రసాద్, గౌరీ ప్రసాద్, హర్ష వర్ధన్, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ రాధ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రారంభం.

- 25వ తేదీన నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావం సభకు తరలి రండి: తెలంగాణ జాగృతి రాష్ట్ర సెక్రెటరీ కిషన్ నాయక్

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఏప్రియల్ 09,**





తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఈరోజు రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ ఇన్చార్జి పగిడిపల్లి వినోద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ జాగృతి రాష్ట్ర సెక్రెటరీ కిషన్ నాయక్, జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ హాజరయ్యా. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరుల ఆశయ సాధన కోసం సంపూర్ణ తెలంగాణ వికాసం కోసం కొత్త రాజకీయ శక్తిగా వస్తున్నాం రండి కదలిరండి సర్వోదయ తెలంగాణ కై కలసి నడుద్దాం అని పిలుపునిస్తూతెలంగాణ జాగృత్తి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్క గారు ఏప్రిల్ 25వ తేదీన నూతన రాజకీయ పార్టీ ఆవిర్భవిస్తున్న శుభసందర్భంగా మధిర నియోజకవర్గ ప్రజానికానికి అందరికీ పేరు పేరునా సాధరంగా ఆహ్వానము పలుకుతూ ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో జాగృతి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు,సానుభూతిపరులు,అభిమానులు పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కూరపాటి సురేష్, పట్టణ నాయకులు పల్లా రఘు, దుంపల మనోహర్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు అధ్యక్షతన 88వ శాప్ బోర్డు సమావేశంలో పాల్గొన్న శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 09,**



విజయవాడలోని శాప్ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ అనిమిని, రవి నాయుడు, అధ్యక్షతన 88వ శాప్ బోర్డు సమావేశం నిర్వహించబడింది ఈ సమావేశంలో క్రీడాకారుల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి బోర్డు ఆమోదం తెలిపింది, సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు, రాష్ట్రవ్యాప్తంగా సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, క్రీడా అకాడమీలలో ప్రవేశం కల్పించేందుకు ఆమోదం తెలిపింది, రానున్న మే నెలలో వార్షిక సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహణకు ఆమోదం తెలిపింది, నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ యాక్ట్--2025 అమలు చేయడానికి ఆమోదం తెలిపింది, రానున్న ఏషియన్ గేమ్స్-2026లో ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొంటున్న క్రీడాకారులకు ముందస్తు ఆర్థిక సహాయం అందజేయుటకు బోర్డు ఆమోదం తెలిపింది, ఈ సమావేశంలో శాప్ ఎండి శ్ భరణి ఐఎఫ్ఎస్ బోర్డు సభ్యులు మరియు శాప్ పరిపాలన అధికారి రమావత్ రమణ నాయక్, పాల్గొన్నారు.

## నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 09**



నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన చోటుచేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నేరేడ్మెట్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న శ్రీ సాయి కిషోర్ ఫర్నిచర్ షాప్ సమీపంలో గత ఐదు రోజులుగా సుమారు 40--45 సంవత్సరాల వయస్సు గల ఒక వ్యక్తి భిక్షాటన చేస్తూ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ కనిపించాడు.

ఈరోజు (09-04-2026) ఉదయం సుమారు 11:00 గంటల సమయంలో, షాప్ పక్కన ఉన్న పాడుబడ్డ ఇంట్లో ఆ వ్యక్తి మృతదేహం పడి ఉండటాన్ని షాప్ యజమాని శ్రీ లక్ష్మీనారాయణ గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

ఆయన ఫిర్యాదు మేరకు నేరేడ్మెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదు. పూర్తి వివరాలు దర్యాప్తులో వెలుగులోకి రావాల్సి ఉంది.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు .





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

పినపాక మండలం జానంపేట గ్రామంలోని కొత్తగుంపులో వల్లభనేని బేబి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై గృహప్రవేశ వేడుకలో పాల్గొని గృహ యజమానిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేదల గృహావసరాలను తీర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబానికి ఇల్లు కల్పించే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి ఒక పెద్ద ఆస్తి అని, ఇటువంటి పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం గారు, హౌసింగ్ ఏఈ బి. వెంకట్ గారు, ఎలక్ట్రికల్ ఏఈ వేణు గారు, పీఆర్ ఏఈ వంశీ గారు, ఏడీఏ తాతారావు గారు, సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మౌలాలి ప్రగతి నగర్‌లో సీసీ రోడ్డు పనుల ప్రారంభం -- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చొరవ

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 09**



ఈ రోజు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలతో, మౌలాలి 186 డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు సమస్యలను గుర్తించిన ఆయన, స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని చొరవ తీసుకుని పనులు ప్రారంభించించారు.

ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారం పట్ల తమ కట్టుబాటును మరోసారి చాటుతూ, అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వినోద్ యాదవ్, సీనియర్ నాయకులు వెంకన్న, ఫెడరేషన్ అధ్యక్షుడు చింకు శీనన్న, ఫరూక్, ఎల్లం, మంద భాస్కర్, అజయ్, ప్రేమకుమార్, నర్సింగ్ రావు, బీమ్ రావు, జగదీష్, సయ్యద్, పాండురంగ చారి, షకీల్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే కాలనీ అధ్యక్షులు సంపత్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, ఆలయ చైర్మన్ యాదయ్య, సెక్రటరీ అంజయ్య, మోహన్ రెడ్డి, శంకర్,

## గ్రామంలోని ప్రజల ఆరోగ్యమే పరమావధిగా పెద్దవీడు గ్రామపంచాయతీ

**చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి, జానసముద్రం న్యూస్, ఏప్రిల్ 09, షాబాద్ మండల్ రంగారెడ్డి జిల్లా,**



పెద్దవీడు ఆవరణలో దోమల నివారణ మందు (ఫాగింగ్) పిచికారీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చక్కటి రాజసులోచన ( దేవేందర్ రెడ్డి ) ప్రారంభించారు.

గత కొన్ని రోజులుగా కురుస్తున్న చిరు జల్లులు, మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా దోమలు వ్యాప్తి చెందకుండా ఉండటానికి పంచాయతీ యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుంది. పరిశు భ్రతకుప్రాధాన్యం గ్రామపంచాయతీ ఆవరణతో పాటు, చుట్టుపక్కల ఉన్న మురుగు కాలువల్లో దోమల నివారణ మందును పిచికారీ చేయించారు.

నిల్వ ఉన్న నీటి గుంటల్లో దోమల లార్వాలు పెరగకుండా ఉండేందుకు బ్లీచింగ్ పౌడర్‌ను చల్లడం జరిగింది. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి ఒకరు పాటించాలి అన్ని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గ్రామ ప్రజలందరూ సమష్టిగా సహకరిస్తేనే దోమల రహిత గ్రామంగా తీర్చిదిద్దగలమని సర్పంచ్ మరియు వార్డు సభ్యులు బండోని పవన్ గౌడ్, బొప్పి ప్రవీణ్ గ్రామ పెద్దలు అశోక్ గౌడ్, తది తరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్న.ఆరోగ్యమే మహాభాగ్యం - పరిశుభ్రతను పాటిద్దాం!

## మదనపల్లె మండలం లో కారు ఇన్నోవా ఎదురెదురు ఢీ.. ఇద్దరు దుర్మరణం





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 9 ఏప్రిల్ :-**

మదనపల్లి మండలంలోని సిటిఎం సమ్మెపాన ఉన్న కాశ్వరావుపేట వద్ద కారు ఇన్నోవా ఎదురెదురు ఢీకొని గురువారం సాయంత్రం ఇద్దరు మృతి వార్త చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనపై తాలూకా సిఐ కళా వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తవారిపల్లి పంచాయతీ పూలవండ్లపల్లి కు చెందిన శేషాద్రి రమణ (36) సి. టి. ఎం. ఇండియన్ బ్యాంకులో అటెండర్ గా పనిచేసే విధులు ముగించుకుని బైకులో ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలోని కంకర ఫ్యాక్టరీకి సమీపంలో ఇన్నోవా కారు బైక్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటర్ శేషాద్రి రమణ అక్కడికక్కడే దుర్మరణం చెందగా కారు రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టి అందులో ఉన్న ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు మరో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు గాయపడ్డారు ముగ్గురిని వెంటనే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని పోలీసులు తెలిపారు మరిన్ని వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

## డిండిలో రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 09: డిండి :-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని కందుకూర్ గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి,సీజ్ చేసినట్లు ఎస్సై బాలకృష్ణ తెలిపారు.పట్టుబడిన ట్రాక్టర్లు మండలంలోని దాసరి నెమలిపూర్ గ్రామం నుండి కందుకూరు మీదుగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని అన్నారు.ఈ ట్రాక్టర్లను తగు కఠినమైన చర్యల నిమిత్తం మైనింగ్ నలగొండ కి తరలిస్తున్నట్లు తెలిపారు.నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# ఎన్.ఎస్.యూ.ఐ ఆవిర్భావ దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించిన - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్

**- విద్యార్థి శక్తి దేశ భవిష్యత్తుకు పునాది అజ్మీర సురేష్ నాయక్**




దేశంలో విద్యార్థి ఉద్యమాలకు అగ్రగామిగా నిలిచిన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్.ఎస్.యూ.ఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థి హక్కుల కోసం పోరాడే శక్తిగా ఎన్.ఎస్.యూ.ఐ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎన్.ఎస్.యూ.ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రారంభించి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విద్యార్థుల సమస్యలు దేశ భవిష్యత్తుతో నేరుగా సంబంధం కలిగి ఉంటాయి. ఎన్.ఎస్.యూ.ఐ ఎప్పుడూ విద్యార్థుల పక్షాన నిలబడుతూ, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులపై పెరుగుతున్న ఫీజులు, నిరుద్యోగం, విద్యా రంగంలో జరుగుతున్న అసమానతలపై పోరాడటంలో ఎన్.ఎస్.యూ.ఐ కీలక పాత్ర పోషిస్తోంది" అని తెలిపారు. అలాగే, ఆయన కేంద్ర ప్రభుత్వం విధానాలపై తీవ్ర విమర్శలు చేస్తూ "విద్యను వాణిజ్యీకరణ చేయడం, పేద విద్యార్థులకు అవకాశాలు తగ్గించడం వంటి చర్యలు భవిష్యత్తుకు ప్రమాదకరం. ఎన్.ఎస్.యూ.ఐ ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా విద్యార్థులను సంఘటితం చేసి పోరాటం మరింత ఉధృతం చేస్తుంది" అని హెచ్చరించారు. ఎన్.ఎస్.యూ.ఐ ఒక సంస్థ మాత్రమే కాకుండా, అది ఒక ఉద్యమం, ఒక ఆలోచన అని పేర్కొంటూ "విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో, సామాజిక బాధ్యతను పెంచడంలో ఎన్.ఎస్.యూ.ఐ కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే రోజుల్లో ప్రతి కాలేజీ, ప్రతి యూనివర్సిటీలో ఎన్.ఎస్.యూ.ఐ బలపడేలా కృషి చేస్తాము" అని స్పష్టం చేశారు. విద్యార్థి శక్తి మార్పుకు మూలం…ఎన్.ఎస్.యూ.ఐ ఆ దిశగా ముందుకు సాగుతున్న శక్తి…దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని మరోసారి ఈ వేడుకలు స్పష్టం చేశాయి. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు లావుడియా గౌతమ్, శ్రీధర్, సమీర్, షేక్ షాన్వాస్, నిఖిల్, అఫ్రజ్, అశోక్, సద్దాం, తదితరులు పాల్గొన్నారు….

# ఉప్పునుంతల దుందుభి వాగు నుండి అక్రమ ఇసుక రవాణా

**రాత్రివేళ అక్రమ ఇసుక రవాణా తరలింపు కు అధికారులతో ఒప్పందాలు**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అందరికీ ఇసుక అందించాలనే లక్ష్యంతో మన ఇసుక -మన వాహనం పథకాన్ని ప్రవేశపెట్టిన, అధికారుల స్వార్థం వల్ల అది అక్రమ రవాణా చేసే వారి పాలిట వరంగా మారింది. జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ఇసుక రవాణా చేయకూడదని జారీ చేస్తున్నప్పటికీ మండల స్థాయిలో మాత్రం అది అమలు కావడం లేదు. అక్రమ ఇసుక రవాణా చేసే వారితో కొందరు అధికారులు కలిసి రాత్రి వేళల్లో అక్రమ రవాణాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వారితో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. అక్రమ ఇసుక రవాణా చేసే ఒక్కో ట్రాక్టర్ నుంచి అధికారులు 10 నుండి 15వేల రూపాయలు వరకు వసూలు చేసి అక్రమ రవాణాకు సహకరిస్తున్నట్లు తెలిసింది. రాత్రి సమయాలలో అక్రమ రవాణా కు పాల్పడి ట్రాక్టర్లు గ్రామాల నుంచి పరుగులు పెడుతుండడంతో గ్రామస్తులు మరియు పట్టణ ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా పై ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో హైటీకోస్ వినూత్న కార్యక్రమం

**- ప్లాస్టిక్‌కు బదులు స్థిరమైన అలవాట్లపై విద్యార్థులలో అవగాహన**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో హైటీకోస్ (హైదరాబాద్ టైగర్ కన్సర్వేషన్ సొసైటీ) ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ సంరక్షణకు దోహదపడే వినూత్న కార్యక్రమం చేపట్టారు. వటవర్లపల్లి, రాయవరం మరియు చెంచుగూడెం గ్రామాల్లో విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి, వన్యప్రాణులు, జీవ వైవిధ్యం మరియు టైగర్ రిజర్వ్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే దిశగా 415 స్టీల్ నీటి బాటిళ్లను పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. చిన్నప్పటి నుంచే పర్యావరణహిత అలవాట్లను అలవరచుకోవాలని పిల్లలను ప్రోత్సహించారు. హైటీకోస్ ప్రతినిధులు మాట్లాడుతూ, "పిల్లలే భవిష్యత్తు. చిన్న వయసులోనే వారికి సంరక్షణ భావనను నాటితే, అరణ్యాలు మరియు వన్యప్రాణులను రక్షించే బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారు" అని తెలిపారు. ఈ నేపథ్యంలో పాఠశాలలు మరియు అంగన్‌వాడీలను లక్ష్యంగా చేసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి హైటీకోస్ వాలంటీర్ కిరణ్ మరియు నల్లమల ల్యాండ్‌స్కేప్ కోఆర్డినేటర్ బాపురెడ్డి గారు నాయకత్వం వహించారు. కార్యక్రమ విజయానికి



వాలంటీర్ కిరణ్ గారి అంకితభావానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "ప్లాస్టిక్‌తో ప్రారంభించండి పిల్లలతో ప్రారంభించండి నల్లమల కోసం సంరక్షణ మనస్తత్వాన్ని నిర్మించండి" అనే సందేశంతో ఈ కార్యక్రమం కొనసాగింది.

# అన్నదాతలకు అండగా ఉంటుందని రైతు కమిషన్ చైర్మన్ హామీ



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని నల్లమల్ల అడవి ప్రాంతంలోని ఏజెన్సీ లో గిరిజనుల భూ సమస్య పరిష్కారానికి సంబంధించి ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తెలిపారు. అమ్రాబాద్ మండల కేంద్రంలో వ్యవసాయ కమిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు సదస్సులో కలెక్టర్ పాల్గొని జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల గురించి కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత రైతుల వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు. నల్లమల రైతుల భూహక్కుల విషయంలో రాజీ పడవమని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తెలిపారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమానికి నియోజకవర్గ అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వంతుల వారి గ్రామ సేవకులనందరినీ యధావిధిగా పనుల్లోకి తీసుకోవాలి..

**- ప్రభుత్వ ఉద్యోగులుగా(జిపిఓలుగా అటెండర్లుగా) వెళ్ళిన వారు వంతుల వారి పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి**

**- సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్**

**- సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్కు గ్రామ సేవకుల మెమోరండం**




కామారెడ్డి జిల్లా కలెక్టర్ కి గ్రామ సేవకుల సమస్యల పరిష్కారం కోసం మెమోరాండం ఇవ్వడం జరిగింది అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాలలో తాత ముత్తాతల నుండి వంశపారపర్యంగా సుంకరీ పని నీరడు పని చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ కార్మికులను యధావిధిగా పనుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు అలాగే గ్రామ సేవకుల నుండి ప్రభుత్వ ఉద్యోగులుగా జిపివోలుగా అటెండర్లుగా వెళ్లినవారు వంతుల వారి గ్రామ సేవకులకు సంఘంలో గానీ కులంలో గానీ కూర్చుని మాట్లాడుకున్నదాని ప్రకారం పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తరతరాల నుండి తాత ముత్తాతల నుండి వంశ పారంపర్యంగా వస్తున్న వృత్తిని చదువుకున్న వాళ్ళు బతకనీలే అనే పెద్ద మనసుతో పనిని వదులుకొని ఊరికి ఒక్కరిని జిపివోలుగా వీఆర్వోలుగా ఎక్కిస్తే చాలామంది మాట్లాడుకున్న అగ్రిమెంట్ ప్రకారం డబ్బులు చెల్లించకుండా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా అన్యాయమైన పని కాబట్టి వెంటనే మాట్లాడుకున్న దాని ప్రకారం ఏ గ్రామంలో పెండింగ్ ఉన్నదో వారు కచ్చితంగా తొందర్లోనే క్లియర్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్వీర్, రవి, శేఖర్ సాయిలు, అనిల్, గోపి, సాయిలు పోచయ్య రాజయ్య నర్సింలు గ్రామ సేవకులు పాల్గొన్నారు.

# డిండి గ్రంథాలయానికి పుస్తకాలు బహుకరించిన కోట్ల గౌతమ్




**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 09: డిండి :-** నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయానికి చరిత్ర అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వారి పుస్తకాలను గురువారం నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలానికి చెందిన,ప్రముఖ విలేఖరి కోట్ల గౌతమ్ బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకాలు చరిత్ర పరిశోధకులకు,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడతాయని గౌతమ్ గర్వంగా తెలియజేశారు.

# ఈవీఎం గోదాం ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..



కలెక్టరేట్ సమీపం లో గల ఈవీఎం గోదాం ను గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేశారు. ప్రతీ నెల నిర్వహించే నియమిత తనిఖీలలో భాగంగా ఈవీఎం గోదాంను సందర్శించి పరిశీలించారు. గోదాంలో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, డబుల్ లాక్ సిస్టమ్, ఫైర్ సేఫ్టీ పరికరాలు తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరచిన ఈవీఎంల స్థితి, నిర్వహణ విధానం, రికార్డుల నిర్వహణపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. అనంతరం వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డిఓ ఎన్.వి. గిరి, తహసీల్దార్ హిమబిందు, రెవెన్యూ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడవ వార్డులో పందుల వీరవిహారం.... భయాందోళనలో కాలనీవాసులు

**- అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ఏడవ వార్డులో పరిశుభ్రత లోపం ఉందని కాలనీవాసులు చెబుతున్నారు. అచ్చంపేట నుండి చౌటపల్లి వెళ్లే దారిలో చెరువు ఆవరణంలో పందులు విచ్చలవిడిగా సంచరిస్తూ ప్రయాణికులను చుట్టుపక్కల కాలనీ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పందుల సంచారం వల్ల అపరిశుభ్రత పెరిగి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా చెరువు ఆవరణంలో చనిపోయిన వారి దుస్తులు పరుపులు, చెత్త వేయడంతో డంపింగ్ యార్డ్ లాగా తయారయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో పలుమార్లు మున్సిపాలిటీ అధికారులకు కౌన్సిలర్ల ద్వారా వినతి పత్రాలు అందించినా కూడా ఎలాంటి ఫలితం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి జనసంచారం ఉన్న ప్రాంతంలో పందులు సంచరించకుండా నివారణ చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు, కాలనీవాసులు తదితరులు డిమాండ్ చేశారు.

# నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్

## ఉత్తమ నటులుగా నాగచైతన్య, రష్మిక


భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్ 2026 విజేతలను ప్రకటించారు. ప్రతి ఏడాది దేశంలోని పలు భాషల చిత్ర పరిశ్రమలను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఈ అవార్డులు, ఈసారి కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలుగు విభాగంలో యువసామ్రాట్ నాగచైతన్య 'తండేల్' సినిమాలో తన నటనకు గాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. అలాగే రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో ఉత్తమ నటిగా అవార్డు అందుకోనుంది. ఇప్పటికే ఈ ఇద్దరూ తెలంగాణ గద్దర్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా గుర్తింపు పొందగా, ఇప్పుడు ఎఔఅంలో కూడా అదే కేటగిరీలో విజేతలుగా నిలవడం విశేషం. ఇక తెలుగు విభాగంలో ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి గాను ఎంపికయ్యారు. అదే సినిమాలో నటించిన మాస్టర్ రేవంత్ (బుల్లిరాజు)కు ఉత్తమ హాస్యనటుడిగా అవార్డు లభించింది. హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకే బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలోనూ అవార్డు రావడం విశేషం. ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా రామ్ జగదీష్ ('కోర్ట్') ఎంపికయ్యారు. ఇతర భాషల్లో కూడా పలువురు ప్రముఖులు



అవార్డులు సొంతం చేసుకున్నారు. తమిళంలో దుల్కర్ సల్మాన్ ఉత్తమ నటుడిగా, సిమ్రాన్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. కన్నడలో రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' చిత్రంతో ఉత్తమ నటుడు, దర్శకుడు అవార్డులు అందుకోగా, అదే సినిమా ఉత్తమ చిత్రంగా కూడా నిలిచింది. మలయాళంలో నివిన్ పౌలీ ఉత్తమ నటుడిగా నిలిచారు. హిందీలో రణవీర్ సింగ్ ఉత్తమ



నటుడిగా, యామీ గౌతమ్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 16న ముంబైలో జరగనుంది. ఈ వేడుకకు టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి మరియు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ హోస్టులుగా వ్యవహరించనున్నారు. సీనియర్ నటి రేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.




### రాకాలో అల్లు ద్విపాత్రాభినయనం

## రమ్యకృష్ణ కూడా కీ రోల్

అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రం ప్రస్తుతం సినీ రంగంలో సంచలనంగా మారింది. దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల కావడంతోనే భారీ చర్చ మొదలైంది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో అల్లు అర్జున్ పూర్తిగా కొత్తగా కనిపించారు. ముందు గుండు, వెనుక కొద్దిగా జుట్టుతో, ముఖాన్ని చేతులతో కప్పుకున్న తీరు భయానకంగా, రహస్యంగా ఉంది. సగం మనిషి, సగం తోడేలు స్వరూపంలో కనిపించనున్నట్టు ఈ చిత్రం సూచిస్తోంది. ఈ చిత్రంలో దీపిక పదుకొణెళి ప్రధాన కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర యోధురాలిగా ఉంటుందని సమాచారం. మరోవైపు రమ్యకృష్ణన్ కూడా కీలక పాత్రలో కనిపించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఫస్ట్ లుక్‌పై స్పందించిన రమ్యకృష్ణ.. 'పరిధులను దాటి వెళ్లే అనుభవానికి సిద్ధంగా ఉండండి' అని చెప్పడం ఆమె పాత్రపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకటి నాయక పాత్ర కాగా, మరొకటి ప్రతినాయక స్వభావం కలిగిన పాత్రగా ఉంటుందని సమాచారం. ప్రస్తుతం విడుదలైన రూపం ప్రతినాయక పాత్రదేనని చెబుతున్నారు. ఈ చిత్రంలో ఒకరి కంటే ఎక్కువ కథానాయికలు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. సమంత రూత్ ప్రభు, రష్మిక మంధాన పేర్లు వినిపిస్తున్నప్పటికీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇక 'రాకా' అనే పదానికి రాక్షసుడు, పౌర్ణమి చంద్రుడు వంటి అర్థాలున్నాయి. ఈ చిత్రంలో నాయకుడి లోపల ఉన్న చీకటి, విధ్వంసక శక్తిని చూపించేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. విజ్ఞానకథాంశం, అసాధారణ శక్తుల నేపథ్యంతో ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నారు.



## 'పెద్ది' రేసులోకి మరో నాయిక?

రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలోని ప్రత్యేకగీతాన్ని త్వరలోనే తెరకెక్కించ నున్నారు. అందుకు సంబంధించిన సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆ గీతంలో రామ్‌చరణ్‌తో కలిసి ఆడిపాడే కథానాయికని ఎంపిక చేయడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఇప్పటికే పలువురు కథానాయికల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. తాజాగా... తెలుగమ్మాయి మానస వారణాసి కూడా ఈ రేసులోకి వచ్చింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ఆకట్టుకున్నారు మానస వారణాసి. చిత్రబృందం పరిశీలనలో ఆమె పేరు ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. తుదిదశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా విడుదల తేదీపైన త్వరలోనే స్పష్టత రానుంది.

## డెకాయిట్ బ్లాక్ బస్టర్ అందుకోవాలి

సుప్రియను అభినందిస్తూ సమంత పోస్ట్
కొన్ని రోజుల నుంచి సోషల్ మీడియాలో 'డెకాయిట్' సందడి కనిపిస్తోంది. అడివి శేష్ హీరోగా షానియల్ డియో తెరకెక్కించిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు అందరూ ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. తాజాగా నటి సమంత టీమ్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ చిత్ర నిర్మాత సుప్రియను ఉద్దేశించి ఇన్‌స్టాలో స్టోరీ పెట్టారు. 'సుప్రియ.. 'డెకాయిట్' కోసం నువ్వు పడిన కష్టం, నీ పట్టుదల, సినిమాపై నీకున్న అంకితభావం అన్నీ నేను స్వయంగా చూశాను. బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడానికి నీకంటే ఎవరూ అర్హులు కారు. దేవుడి ఆశీస్సులు నీకు ఎప్పుడూ ఉండాలి' అని సమంత అన్నారు. 'డెకాయిట్' విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్‌కు ముందుగానే శుభాకాంక్షలు తెలిపారు. రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. శేష్ సరసన మృణాల్ నటించగా.. బాలీవుడ్ నటుడు, దర్శకుడు అనురాగ్ కశ్యప్ విలన్‌గా కనిపించనున్నారు. విడుదల తేదీ ప్రకటించిన నాటినుంచి చిత్రబృందం జోరుగా ప్రచారం చేసి సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. టీజర్, ట్రైలర్ ఆకట్టుకునేలా ఉండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.






## నటులంతా నటిస్తూనే చనిపోవాలని కోరుకుంటారు: మమ్ముట్టి

మలయాళ అగ్ర హీరోలు మమ్ముట్టి, మోహన్‌లాల్ కలిసి సందడి చేయబోతున్న చిత్రం 'పేట్రియాట్' మహేశ్ నారాయణన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా వేసవిలో వినోదాన్ని పంచనుంది. తాజాగా దీని ప్రచారంలో భాగంగా మమ్ముట్టి ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తన కెరీర్‌కు సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "నేను ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు అయిందని అందరూ అనుకుంటారు. కానీ, నా మొదటి సినిమాకు, రెండోదానికి మధ్య 9 సంవత్సరాలు గ్యాప్ ఉంది. 1971లో ఓ చిత్రంలో చాలా చిన్న పాత్ర చేశాను. అందులో నా పాత్రకు డైలాగులు కూడా లేవు. అందరూ అప్పటినుంచే నా కెరీర్‌ను లెక్కేస్తుంటారు. నిజానికి 1981లో నా కెరీర్ ప్రారంభమైంది. మొదటి చిత్రంలో నటించిన తర్వాత న్యాయవిద్య నేర్చుకున్నాను. రెండున్నర సంవత్సరాలు ప్రాక్టీస్ కూడా చేశా. లాయర్‌గా ఉన్న




సమయంలోనే సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. ఇక అప్పటినుంచి వరుసగా నటిస్తున్నాను. ఇప్పటివరకూ 400 చిత్రాలకు పైగా నటించా. ఇండస్ట్రీకి వచ్చిన కొత్తల్లో దాదాపు 35 సినిమాల్లో చిన్న, చిన్న పాత్రలు కూడా చేశా. విలన్‌గా, సహాయనటుడిగా కూడా నటించాను. సంవత్సరానికి 15 సినిమాలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.

"ఈ ఇండస్ట్రీలోకి రావాలంటేనే ఒత్తిడిని తట్టుకునే శక్తి ఉండాలి. పరిశ్రమకు వచ్చిన ఎవరైనా చివరి శ్వాస వరకూ నటిస్తూనే ఉండాలని కోరుకుంటారు. అలానే చేస్తారు కూడా. నన్ను అడిగినా అదే చెబుతాను. నటిస్తూనే మరణించాలని కోరుకుంటా. ఒక నటుడికి అంతకుమించిన ఆనందం ఉండదు. బాగా నీరసించిపోయి.. ఓపిక లేనప్పుడు కూడా మీరు ఒక నటుడి దగ్గరకు వెళ్లి పాత్ర గురించి చెబితే అతడు నటిస్తాననే అంటాడు. సెట్‌కు వచ్చి తన పాత్రకు వందశాతం న్యాయం చేయడానికే ప్రయత్నిస్తాడు. అది ఈ ఇండస్ట్రీలో ఉన్న గొప్పతనం" అని మమ్ముట్టి చెప్పారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం ,ఏప్రిల్,10,2026


## లక్ష్మీపురంలో కల్యాణోత్సవాలు ప్రారంభం. పెండ్లి కొడుకైన శ్రీనివాసుడు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 9 ద్వారకాతిరుమల.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఉపాలయమైన లక్ష్మీపురం శ్రీ వెంకటేశ్వర సంతాన గోపాల జగన్నాథ స్వామివారి వార్షిక కల్యాణోత్సవములు పురస్కరించుకుని గురువారం ఉదయం పెండ్లి కుమారుడయ్యారు.
పాంచాహ్నిక దీక్షతో వేద మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవార్లు పెండ్లి కుమార్తెలయ్యారు. ముందుగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఉంచి విశేష పుష్పలంకారాలు చేశారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛరణల నడుమ పండితులు స్వామివారిని పెండ్లి కుమారునిగాను , అమ్మవార్లను పెండ్లి కుమార్తెలుగాను చేశారు. వేడుకలో పాల్గొన్న ఆలయ ఈవో యర్రం శెట్టి భద్రాజి, సూపర్నెంట్ కే. వి దుర్గాప్రసాద్ స్వామి ,అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న కొవ్వలి నాయుడు



**నరసాపురం ఏప్రిల్ 9 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం మండలం పెదమైన వానిలంక గ్రామానికి చెందిన తిరుమాని నాగరాజు కుమార్తె వివాహ సందర్భంగా వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజు రామ్మోహన్ నాయుడు
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కొవ్వలి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుడిమల్లం శ్రీ ఆనందవల్లీ సమేత శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం మహా కుంభాభిషేకానికి యార్లగడ్డ వెంకట్రావుకు ఆహ్వానం

**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లంలోని శ్రీ ఆనందవల్లీ సమేత శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానంలో జరగనున్న మహా కుంభాభిషేక మహోత్సవానికి సంబంధించి ఆలయ కమిటీ ప్రతినిధులు ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఏప్రిల్ 19 నుండి 23, 2026 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవంలో ప్రధాన ఘట్టమైన మహా కుంభాభిషేకం ఏప్రిల్ 23వ తేదీ గురువారం ఉదయం 7:30 నుండి 8:30 గంటల మధ్య వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు వంశీ కృష్ణ శర్మ, కార్యనిర్వహణాధికారి కోటి రామచంద్రారెడ్డి మరియు బోర్డు సభ్యులు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. భారతదేశంలోనే అత్యంత ప్రాచీన శివాలయాలలో ఒకటిగా పేరుగాంచిన ఈ ఆలయం ప్రస్తుతం కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఉంది. ఆలయంలో నిర్వహించే ధార్మిక కార్యక్రమాలపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గతంలో శాసనసభలో ప్రత్యేకంగా



ప్రస్తావించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పురావస్తు శాఖ నిబంధనల ప్రకారం మూలవిరాట్ శివలింగానికి రోజుకు ఒక్కసారే అభిషేకం నిర్వహిస్తుండగా, ఆగమ శాస్త్రం ప్రకారం రోజుకు రెండు పూటలా అభిషేకం జరిగేలా చర్యలు తీసుకోవాలని యార్లగడ్డ అసెంబ్లీ వేదికగా కోరారు. ఆలయ ప్రాముఖ్యతను గుర్తించి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినందుకు ఆలయ ప్రధాన అర్చకులు మరియు బోర్డు సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తమ ఆహ్వానాన్ని మన్నించి ఈ మహా క్రతువులో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి ఆర్థిక సాయం..!





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 09**

2024 ఎన్నికల హామీలో భాగంగా మండల పరిధిలోని మరసపెంట గ్రామంలో కొలువుదీరిన గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆర్థిక సాయం అందించారు.
పెద్దలకు ఇచ్చిన మాట ప్రకారం గురువారం గ్రామంలో పర్యటించి, రూ. 3 లక్షల నగదును ఆయన అందజేశారు.
ఈ మొత్తాన్ని ఆలయంలోని మిగిలి ఉన్న వివిధ పనులకు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు వెల్దుర్తిలో ప్రజా దర్బార్..!

**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 09**

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో శుక్రవారం ఉదయం 10.30 నిమిషాలకు ప్రజాదర్బార్ నిర్వహించబడుతుందని శాసన సభ్యులు వారి కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాదర్బార్ లో సమస్యలను అర్జీలు సమర్పించే వారు తప్పనిసరిగా ఆధార్ జిరాక్స్ ను జత చేయాలని కోరింది.




## నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న బయ్యన శ్రీనివాస్ రావు.



**మైలవరం.ఏప్రిల్.9:జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘంలోని నిరుపేదలకు నిత్యవసర సరుకులు బియ్యం పంపిణీ .23 మందికి పంపిణీ జరిగింది .
ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బయ్యన శ్రీనివాస్ రావు కార్యదర్శి కాజా మహేష్. ఆర్యవైశ్య వాసవి మహిళా మండలి సభ్యులు. ఝాన్సీ. రాణి. కల్లూరి కన్నయ్య జూలకంటి ప్రసాద్. అప్పారావు చలవాది మధు మిరియాల జగన్ జూలూరు ఉమా ( వార్డ్ నెంబర్) చామర్తి కృష్ణమూర్తి. తదితరులు పాల్గొన్నారు.

## భూ పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు రాష్ట్ర ఎస్ టి యు మాజీ అధ్యక్షులు పెద్దు వెంకటరత్నం

**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

పేద ప్రజల కోసం భూ పోరాటం చేసి పేదలకు వేల ఎకరాలు పంచి ఇచ్చిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు అని రాష్ట్ర ఎస్ టి యు మాజీ అధ్యక్షులు మరియు గన్నవరం నియోజకవర్గ సిపిఐ సమితి పెద్దు వెంకటరత్నం తెలిపారు. గురువారం సిపిఐ గన్నవరం నియోజకవర్గ సమితి గన్నవరం కార్యాలయంలో కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 31 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దు వెంకటరత్నం మాట్లాడుతూ విద్యార్థి దేశనుండి జాతీయ కార్యదర్శి వరకు ఎదిగిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరవు అన్నారు.జాతీయ కార్యదర్శిగా పార్టీ భలో పెతానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు.భూ పోరాటాలు చేసి పేదలకు వేల ఎకరాలు భూమి పంచి ఇచ్చిన ఘనత రాజేశ్వరరావు దక్కుతుందన్నారు. అన్నారు.



దేశంలో కాకుండా కృష్ణాజిల్లాలో పార్టీ బలోపేతానికి చంద్ర రాజేశ్వరరావు దంపతులు ఎనలేని కృషి చేశారని అన్నారు. ఆయన స్ఫూర్తిని ప్రతి కామ్రేడ్ తీసుకొని ముందుకు సాగాలని కోరారు.
మాజీ సీపీఐ కార్యదర్శి పెద్ద వాసుదేవరావు మాట్లాడుతూదేశంమనకేమిస్తుందనిఎదురుచూస్తుంది నేటి తరం, దేశానికి మనం ఏమి ఇవ్వగలమని ఆలోచించింది వెనుకటి తరం స్వతంత్రం సమ సమాజం నిర్మాణం కోసం వ్యక్తిగత జీవితాలను త్యాగాలు చేసి ఆనాటి తరం ఏళ్ల తరబడి ఉద్యమాల్లో అజ్ఞాతవాసంలో గడిపిన ఆనాటి నాయకుల్లో సుప్రసిద్ధులు చంద్ర రాజేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీకి ఆరు నర దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరావు అని కొనియాడారు తోలుత కామ్రేడ్ రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి చాగంటిపాటి వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు కట్టివరపు విజయరావు,కట్టివరపు మోహన్ రావు,సూరిబాబు, శ్రీను, రమేష్,రేమల్లి రాజేష్, చాగంటి పాటి అశోక్ కుమార్, పాల్గొన్నారు.

## ఏబీఎన్ వ్యాఖ్యలపై వైసీపీ నేతల ఆగ్రహం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**అర్ధవీడు ఏప్రిల్ 9 (జనసముద్రం న్యూస్)**

దేశ చరిత్రలో ఎప్పుడూ, ఎక్కడా లేనివిధంగా మీడియా విలువలను పక్కనబెట్టి వ్యక్తిగత దూషణలకు దిగజారడం తీవ్రంగా ఖండనీయమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. ఏబీఎన్‌లో “కొత్త పలుకు” పేరుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీని ముఖ్యంగా నాయకుల కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని అత్యంత అసభ్యకరమైన, నీచమైన భాషలో వ్యాఖ్యలు చేయడం సమాజంలో ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్నదని తెలిపారు.
ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా ఉండి బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన



అవసరం ఉందని, కానీ ఇటువంటి వ్యాఖ్యలు మీడియా నైతిక విలువలను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. చేసిన తప్పుకు క్షమాపణ చెప్పాల్సింది పోయి మరింత దిగజారిన వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.
ఈ ఘటనపై బాధ్యులైన ఏబీఎన్ రాధాకృష్ణతో పాటు ప్రచారం చేసిన వారందరిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, గౌరవ ఇంచార్జ్ కె.పి. నాగార్జున రెడ్డి ఆదేశాల మేరకు గురువారం అర్ధవీడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేదూరి వెంకట్ రావు, మాజీ ఎంపీపీ నన్నెబోయిన రవికుమార్ యాదవ్, మండల కన్వీనర్ ఎరువ రంగా రెడ్డి మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
ఇలాంటి అనైతిక, అసభ్య ప్రచారాలను సమాజం సహించదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## కంబదూరులో ఘనంగా ఉట్ల మాను పరుష



**కుందుర్పి ఏప్రిల్ 9,జనసముద్రం న్యూస్ :.**

మండల కేంద్రంమైన కంబదూరు గ్రామంలో వెలసిన శ్రీ కమల మల్లేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమాలు కొనసాగాయి.
ఈ కార్యక్రమంలోభాగంగా బుధవారం స్థానిక గ్రంథాలయ ఆవరణంలో ఉట్లమాను ను అదిష్టించే పరుషను అత్యంత ఘనంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈదినము ఉదయం నుంచి సాయంత్రం వరకు మహిళలు,యువకులు ,పెద్దలు అనే తారతమ్య భేదం లేకుండా ,భక్తిలో విలీనమై ఉత్సాహంగా కమల మల్లేశ్వర స్వామి రథోత్సవసంబరాలనుఅత్యంతవైభవంగా నిర్వహించుకున్నారు. ఉట్లమాను ఎక్కడానికి యువకులు పోటి పడగా ఈ పరుషను తిలకించడానికి చుట్టూ ఉన్న గ్రామాల నుండి జనులు విశేష సంఖ్యలో తరలి వచ్చారు.
ఈ జాతర మహోత్సవాలను గెలిపించడానికి విచ్చేసిన భక్తాదులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని సదుపాయాలను సమకూర్చారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఉట్లమాను పరుష కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలోను ముగించారు. స్థానిక ఎస్ఐ, లోకేష్ కుమార్ పర్యావేక్షణలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల ప్రజలు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఏబీఎన్ రాధాకృష్ణపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వెల్వ డం సీనియర్ నాయకుడు తోట తిరుపతిరావు.

**మైలవరం ఏప్రిల్ 9:**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లోని మైలవరం పోలీస్ స్టేషన్లో ఏబీఎన్ రాధాకృష్ణ పై మాజీ మంత్రి జోగి రమేష్ ఆదేశాలతో ఫిర్యాదు
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెల్వడం గ్రామ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తోట తిరుపతిరావు వైకాపా పార్టీకి చెందిన మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ రాధాకృష్ణ పై చర్యలు తీసుకోవాలని మైలవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ-2 కి మైలవరం మండల వైఎస్ఆర్సీపీ నాయకులతో కలిసి తోట తిరుపతిరావు ఫిర్యాదు చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సూచించినమావిగన్ ప్రజల్లో వస్తున్న అనూహ్యమైన స్పందనను తట్టుకోలేకే ఏబీఎన్ రాధాకృష్ణ పిచ్చి రాతల రాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
తక్షణమే యావత్ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని.....
అదేవిధంగా ఏబీఎన్ రాధాకృష్ణను అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేశారు.



## ఎనిమిదవ పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహణ







**బేస్తవారిపేట ఏప్రిల్ 9 (జన సముద్రం న్యూస్)**

ఎనిమిదవ పోషణ పక్వాడ కార్యక్రమం భాగంగా గురువారం బేస్తవారిపేట కార్యాలయంలో సీడీపీఓ కుమారి మేడం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసిల్దార్ జితేంద్ర హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ పోషణ పక్వాడ కార్యక్రమం 9-4-2026 నుండి 26-4-2026 వరకు నిర్వహించబడనుంది. ఇందులో 0-2 సంవత్సరాల చిన్నారుల పోషణ, వారి శారీరక-మానసిక అభివృద్ధిలో తల్లుల పాత్ర, నవచైతన్య తల్లుల అవగాహన వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి. ఈ కార్యక్రమాలు అంగన్వాడీ కేంద్రాల్లో విస్తృతంగా నిర్వహిస్తున్నారు.
ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు డి. రమజావి, జి. గాలెమ్మ, ఎ. మహాలక్ష్మి మేడములు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యుత్ అంతరాయం అప్రమత్తంగా ఉండాలి..! అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి సమీక్ష ..!

**జనసముద్రంన్యూస్,వెల్దుర్తి మండలం, ఏప్రిల్ 9;**

వేసవి విద్యుత్ అంతరాయంపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులకు సూచించారు.
గురువారం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు సూచనలు చేశారు. పీఎం సూర్య ఘర్ పై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. అలానే కొత్త విద్యుత్తు లైన్లో విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు.
అంతేగాక వ్యవసాయ కనెక్షన్ల విషయంలోనూ ఎటువంటి అవినీతికి తావివ్వకుండా రైతులకు పారదర్శక సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ సమీక్షా సమావేశంలో డీఈ నూతలపాటి



సింగయ్య , ఇంచార్జి ఏడీఈ కోటేశ్వరరావు, కారంపూడి ఏఈ రమణయ్య, రెంటచింతల ఏఈ మాస్తాన్ వలి, మాచర్ల రూరల్ ఏఈ వెంకటేశ్వర్లు నాయక్,, దుర్గి ఏఈ సీతారామయ్య, మాచర్ల టౌన్ ఏఈ లు కోటేశ్వరరావు, శ్రీశైలం పాల్గొన్నారు.

## వసంత వెంకట కృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుక లో పాల్గొన్న అంకెం సురేష్ దంపతులు.

**మైలవరం ఏప్రిల్ 9:జన సముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**



మైలవరం నియోజకవర్గ శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్ జన్మదినం సందర్భంగా గొల్లపూడి శాసనసభ్యులు వారి కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రీయ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని, మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, జి.కొండూరు గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జురు వెంకటేశ్వరావు(బుల్లి),జి.కొండూరు యూనిట్ ఇంచార్జ్ బెజవాడ గణపతిరావు, పజ్జురు పూర్ణ చందు, కాగితాల కిషోర్.

## క్షేత్ర సహాయకులతో ఏపీడీ బి.రామ్ ప్రసాద్ సమీక్ష




**తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 09/జనసముద్రం న్యూస్ :**

ఉపాధి హామీ పథకం మండల ప్రత్యేక అధికారి మరియు ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ఏపీడీ బి.రామ్ ప్రసాద్ గురువారం ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం 'జలధార' కార్యక్రమంలో భాగంగా చినకొండేపూడి గ్రామంలోని చెరకు ఆవను, ఆనుకుని ఉన్న డ్రైన్లను ఆయన పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం. భారతి, ఏపీవో సత్యవతి, వాటర్ యూజర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మందపాటి జగపతి రాజు, కొనే శ్రీను, మరియు స్థానిక రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో రామాలయ నిర్మాణానికి స్థలం కేటాయింపు

**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**



కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకట నరసింహపురం కాలనీ గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేరింది. కాలనీలో రామాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ను కలిసి గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. గ్రామస్తుల విన్నపంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టించారు. ఆయన ఆదేశాలతో తహశీల్దార్ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. పరిశీలనలో వెంకట నరసింహపురం కాలనీలోని ఎల్పీ నంబర్-7లో మొత్తం 0.65 సెంట్ల భూమి ప్రభుత్వ గ్రామ కంఠంగా నమోదై ఉన్నట్లు గుర్తించారు. ఇందులో ఇప్పటికే కొంత భాగంలో గ్రామ సచివాలయం, విలేజ్ క్లినిక్ నిర్మాణాలకు భూమి వినియోగంలో ఉన్నట్లు అధికారులు గుర్తించి మిగిలిన ఖాళీ భూమిని పరిశీలించిన అనంతరం, అందులో 0.05 సెంట్ల విస్తీర్ణాన్ని రామాలయ నిర్మాణానికి అనుకూలంగా గుర్తించి అధికారికంగా కేటాయించారు. ఈ స్థలం తూర్పు వైపున 40 అడుగుల పంచాయతీ బజారు, దక్షిణం వైపున 18 అడుగుల రహదారి కలిగి ఉండటంతో ఆలయ నిర్మాణానికి అనువుగా ఉందని అధికారులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో త్వరితగతిన స్థలం కేటాయింపునకు చర్యలు తీసుకోవడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## 9 మంది పోలీసులుకు ఉరిశిక్ష పడేలా నిజాయితీగా సాక్ష్యం చెప్పిన హెడ్ కానిస్టేబుల్ రేవతిగారికి అభినందనలు తెలిపిన గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి.




**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

తమిళనాడులో లాకప్ డెత్ లో 9 మంది పోలీసులుకు అంటే మానవ మృగాలను చట్టం ముందు నిలబెట్టి, నిజాయితీగా సాక్ష్యం చెప్పి వారికి మరణ శిక్ష పడేటట్లు చేసిన హెడ్ కానిస్టేబుల్ రేవతి అభినందించిన గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి ఒక ప్రకటలో అభినందించారు.ఆమే చేసిన ప్రకటనలో భారత దేశ చరిత్ర లోనే పోలీస్ స్టేషన్ లాకప్ డెత్ కేసులో స్వయంగా సూచన హెడ్ కానిస్టేబుల్ రేవతినిజాయితీగా చెప్పిన సాక్ష్యం ఎంతో మంది నిజాయితీగా పని చేయాలని ఉన్నా వారికి ఆమే ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకోవటానికి భవిషత్ లో ఇటువంటి లాకప్ డెత్ కేసులు జరగకుండా మరికొందరు నిజాయితీగా ఉంటారని భావిస్తున్నట్లు అన్నారు.అలాగే దేశంలోని పోలీసులు అందరు హెడ్ కానిస్టేబుల్ రేవతి ని ఆదర్శంగా తీసుకుంటారని ఆశిస్తున్నాను.రేవతి చేసిన పని వల్లే ఈ దేశపు న్యాయ వ్యవస్థపై మళ్లీ నమ్మకం కలిగింది అని అన్నారు. సాత్తాన్‌కుళం లాకప్ డెత్ కేసు దేశాన్ని కుదిపేసిన ఘటన అని ఆమే అన్నారు.ఆ చీకటిలో ఒక వెలుగు రేవతి అని ప్రతి మహిళ మనసు గర్వపడుతుందని అన్నారు.


జరిగింది బయటికి రాకూడదు అని అనేక ఒత్తిడుల మధ్య సాక్ష్యాలు మాయం చేయాలని ప్రయత్నాలు కూడా లెక్క చేయకుండా హెడ్ కానిస్టేబుల్ రేవతి మాత్రం వెనక్కి తగ్గలేదు. మేజిస్ట్రేట్ ముందు ఆమె చెప్పిన నిజాలు కేసు దిశనే మార్చాయి, శుభ్రం చేసిన స్టేషన్‌లో కూడా రక్తపు మరకలను గుర్తించి చూపింది సీసీటీవీ లేకపోయినా సంఘటనల టైమ్‌లైన్‌ను స్పష్టంగా వివరించింది

అదే పోలీస్ శాఖలో ఉండిడ అదే పోలీసులుకు వ్యతిరేకంగా నిజం నిజాయితీగా చెప్పడం అసలు ధైర్యం అంటే ఇదే నని నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచిన రేవతి అభినందనలు తెలిపారు.ఈ సమాజానికి ఇలాంటి అధికారులు చాలా అవసరం అని అన్నారు.

ఈ కేసులో బాధితులు ప్రాణాలు కోల్పోయారు కానీ నిజాన్ని బ్రతికించిన పేరు ఒక్కటే రేవతి లాంటి వాళ్ల వల్లే న్యాయం బ్రతికే ఉంది అన్నారు.

## పెద్ద ఓరంపాడు లో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం

### ముక్కా: రూపానంద రెడ్డి చల్లా .వెంకటసుబ్బారెడ్డిచల్లా .లక్ష్మీకర్ రెడ్డి, పామూరు . రామసుబ్బారెడ్డి



**పెద్ద ఓరంపాడు జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 09**
**(రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఓబులువారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి రైల్వే కోడూరు పట్టణం లక్ష్మీ మెడికల్స్ & శ్రీ కళా మెడికల్స్ అధినేత ప్రముఖ పారిశ్రామిక వ్యాపారవేత్త చల్లా వెంకట సుబ్బారెడ్డి(బాబుల్ రెడ్డి), విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చల్లా లక్ష్మీకర్ రెడ్డి, పాపిరెడ్డి పల్లె గ్రామం సీనియర్ నాయకులు పామూరు రామసుబ్బారెడ్డి (రామిరెడ్డి) సీతారామ కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకంగా దైవ దర్శనం పొంది తీర్థ ప్రసాదములను అందుకున్నారు ప్రజలు, భారీగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మత్స్యశాఖ ఆధ్వర్యంలో దక్షిణ కోస్తా జిల్లాల మత్స్యకార గ్రామ కాపులతో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ముఖాముఖి







**నెల్లూరు, ఏప్రిల్ 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల తీర ప్రాంత మత్స్యకార గ్రామ కాపులతో నెల్లూరు టౌన్ హాల్లో ప్రత్యేకంగా సమావేశమైన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజితా వేజెండ్ల హాజరైన ఎఎస్పీ సౌజన్య, డిఎఫ్ వో మహబూబ్ బాషా, మత్స్యశాఖ, రెవెన్యూశాఖ అధికారులు హాజరైన తీరప్రాంత గ్రామాల మత్స్యకార కాపులు, మత్స్యకారులు తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల మత్స్యకారుల అక్రమ వేటను పూర్తిగా అరికట్టడమే ప్రధాన లక్ష్యంగా ముఖాముఖి కార్యక్రమం ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన 4 హైస్పీడ్ బోట్ల (650 హెచ్పి) కొనుగోలుకు సంబంధించి మత్స్యకారుల అభిప్రాయాలు తెలుసుకున్న కలెక్టర్

## మచిలీపట్నం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం లో రైతు సమస్యలను గురించి మాట్లాడిన స ర్నాల తిరుపతిరావు.

**మైలవరం ఏప్రిల్ 9: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**





ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి విజయవాడ తూర్పు సెంట్రల్ నియోజకవర్గాల పార్లమెంట్ పరిశీలకులు అయినా సర్నాల తిరుపతిరావు మచిలీపట్నం జిల్లాపరిషత్ సర్వసభ్యాసమవేశం నందు ఎన్ టి ఆర్ జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ పైన మండి పడ్డారు .. మొక్కజొన్న పంట నీ కొనుగోలు చేస్తాం అని చెప్పిన గవర్నమెంట్ ఇప్పుడు ఎందుకో కొనుగోలు చేయడం లేదు ఆ రోజు గవర్నమెంట్ దాలవ కింద మొక్కజొన్న గాని,మినుము గానీ , వరి గాని పంట పండించుకో మణి ఎప్పుడూ కోణము కేంద్ర గవర్నమెంట్ నుంచి కొనమని ఆర్డర్ వచ్చినపుడు రాష్ట్ర గౌర్నమెట్ కొంటాం అని ఇప్పుడు చెప్తా ఉన్నారు రైతులు మొన్న వచ్చిన అకాల వర్షాలకు పంట దెబ్బ తిందని రైతులు దగ్గర ఉన్న పంటను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి పంటను త్వరగా కొనాలి కొని వాళ్లను ఆదుకోవాలి అని రైతుల పట్ల ఎప్పుడూ మేం అండగా ఉంటాము అని అగ్రికల్చర్, అండ్ ఉమ్మడి కృష్ణా జిల్లాలా సబ్ కలెక్టర్ పై ఫైర్ అయిన రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు, సెంట్రల్ నియోజకవర్గల పార్లమెంట్ పరిశీలకులు సర్నాల తిరుపతిరావు ...

ఈ జిల్లాపరిషత్ సర్వసభ సమావేశం కు ఉమ్మడి కృష్ణా జిల్లాపరిషత్ ఛైర్మన్ ఉప్పల హారిక , ఉమ్మడి కృష్ణ జిల్లాల జడ్పిటిసి సభ్యులు పాల్గొని రైతులకి న్యాయం జరగాలని తెలిపారు..

## ఆంధ్రజ్యోతి కదనం లో.. Ysrcp నాయకుల కుటుంబ సభ్యుల గురించి, ఇంట్లోని మహిళల గురించి మాట్లాడిన అసభ్య మాటలపై పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి ఫైర్,తుటాల వంటి మాటలతో హెచ్చరిక







**నెల్లూరు, ఏప్రిల్ 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల, కుటుంబ మహిళల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ రాధాకృష్ణన పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ..

నెల్లూరు వేదయపాలెం పోలీస్ స్టేషన్లో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో పాటు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డ ఆనం అరుణమ్మ తో కలిసి.. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్టేషన్ ఇన్స్పెక్టర్ కు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు.

ఈ సందర్బంగా రాధాకృష్ణ తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు.

పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ

ఈరోజు ఈనాడు ఆంధ్రజ్యోతి పత్రికలు తెలుగుదేశం పార్టీకి కొమ్ము కాస్తూ.. టిడిపి నేతలు మాట్లాడుతున్న అసత్యాలను ప్రజల్లో తీసుకెళు _న్నాయన్నారు.

కేవలం ఈ రెండు పత్రికలు తెలుగుదేశం పార్టీమౌత్ పబ్లిసిటీ పత్రికల్లా తయారయ్యాయని అన్నారు.

అలాంటి ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ఛానల్లో ఇటీవల ప్రసారమైన కథనాలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులైన మహిళల పట్ల దారుణాతి దారుణమైన బాషా మాట్లాడి ఏబీఎన్ రాధాకృష్ణ.. నీ జాతి నీచంగా వ్యవహరించారని మండిపడ్డారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి పెళ్ళాల్లను.. చెల్లెలుగా తలచి వారికి ఇంకో పెళ్లి చేస్తారని..

మాట్లాడినమాటలనుప్రజలుచీత్కరించుకుంటున్నారని అన్నారు.

అడ్డు అదుపు లేకుండా దోచుకు తింటున్న.. పచ్చమూకలు రేపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడి.. లేకుండా చేస్తే.. తమకు తిరుగు ఉండదన్నట్లుగా భావిస్తున్నారన్న భావన ప్రతి సామాన్యుడి లోను వ్యక్తం అవుతుందన్నారు.

ఈరోజు సభ్య సమాజం తలదించుకునేలా ఏబీఎన్ రాధాకృష్ణ మాట్లాడితే చంద్రబాబు నాయుడు దానిపై స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.

చంద్రబాబు నాయుడు తన భార్యని,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనని మాటలు కూడా అన్నారని.. వెక్కివెక్కి ఏడ్చిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు.

లోకేష్ కూడా మాట్లాడితే పదేపదే మా తల్లిని కించపరిచారు. అని మాట్లాడతారే..ఈరోజు రెండు కోట్ల మంది మహిళలను మీ ఆంధ్రజ్యోతి పత్రిక అవమానించిందే దానికేం మీరు ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నించారు.

అదే మీ కుటుంబ సభ్యుల్ని మాట్లాడితే మీరు ఊరుకుంటారా.. టిడిపి నేతలు సమాధానం చెప్పాలన్నారు.

తల్లికి,చెల్లికి, పెళ్ళానికి తేడా తెలియని నేతలా ఈరోజు మనల్ని పాలించేదని ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ సిగ్గుతో తలదించుకుంటున్నారని అన్నారు.

మీరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎంత దెబ్బతీయాలన్న.. అది మీ చేత కాదనిప్రజా సమస్యలపై..మా పోరాటం ఆగదని హెచ్చరించారు.

మా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన స్ఫూర్తితో.. మీలాంటి ఆంధ్రజ్యోతి ఈనాడు లాంటి, అరాచక శక్తులను తరిమికొట్టేరోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గార పెంట అంగన్వాడీ కేంద్రంలో 8వ పోషణ పక్వాడ వేడుకలు.

**పుల్లల చెరువు,ఏప్రిల్ 10 జనసముద్రం న్యూస్.**





మండలంలోని గారపెంట అంగన్వాడీ కేంద్రం లోఎర్రగొండపాలెం ఐసిడిఎస్ సీడీపీవో హేమలతా భాస్కర్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ వేడుకలు గురువారం జరిగాయి.గర్భవతులు,బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి,జింక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాల గురించి,కూలీడ్రిక్స్,చాకలెట్స్ వంటి మైదా తో తయారుచేసే పదార్ధాలు ప్రతి రోజు వాడకపోవడంవల్ల ఆరోగ్యంగా ఉంటారని, చిరుధాన్యాలు,ఆకుకూరలు వంటివి ప్రతి రోజు తీసుకోవడంవల్లతల్లీ,బిడ్డఆరోగ్యంగా వుండాలన్నారు. ఫ్రీ స్కూలు పిల్లలు ఇంటి దగ్గర సెల్ఫోన్ వినియోగించడం ప్రమాదకరమని,అలాగే వారియొక్క ఆలోచనా శక్తి,సామాజిక ఉద్వేగ అభివృద్ధి జరగడానికి అవ్వ,తాతలు,తోటి పిల్లలందరితో కలిసి ఆదుకోవడం,తల్లిదండ్రులు పిల్లలతో ఇంటి దగ్గర చేయించాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆమె వివరించారు.ఎనిమిదవ పోషణ పక్వాడ కార్యక్రమాలు 9 నుండి 23 వరకు జరగనున్నాయన్నారు జీవితపు మొదటి ఆరు సంవత్సరాల పిల్లల మెదడును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం ఎలాగ,ఆరు సంవత్సరాలలోపు బ్రెయిన్ డెవలప్మెంట్ అనేది 85 శాతం రెండు సంవత్సరాల లోపే 80 శాతం మొత్తం పూర్తయి పోతాడాని,రెండు సంవత్సరాల లోపు పిల్లలలో సంరక్షణ,పోషణ చాలా కీలకమైనది ఆమె అన్నారు.ఆసమయంలో అన్ని విషయాల్లో పిల్లలకు ప్రాధాన్యత నిచ్చి వారిని మంచి ఆరోగ్య వంతమైన పిల్లలుగా చేయుట కు ఆరు సంవత్సరాల వరకు వారికి మంచి పోషణ,విద్యను అందించి వారి సమగ్ర అభివృద్ధిని పెంపొందించాలని సీడీపీవో హేమలత భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ఐటీసీ ప్రథమ డీస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎస్.వెంకటరావు, సూపరవైజర్లుకె.వి.సుబ్బమ్మ,పి.విజయలక్ష్మి,అంగన్వాడీకార్యకర్తలు,తల్లులుపాల్గొన్నారు

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడికి

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముప్పిడి నాగేశ్వర రెడ్డి.





**రెడ్డిగూడెం ఏప్రిల్ 9:**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి (జి అశోక్)**

శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహణ ఎన్టీఆర్ జిల్లారాజకీయ వేదిక మరోసారి ఉత్సాహోత్సాహాలతో కళకళలాడింది.

ప్రజల అపారమైన ప్రేమాభిమానాలకు ప్రతిరూపంగా నిలిచిన మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు జన్మదిన వేడుకలు అశేష జన సందోహం మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామాలు, పల్లెల నలుమూలల నుండి తరలివచ్చిన అభిమానులు, పార్టీ శ్రేణులు, యువత భారీగా పాల్గొని వేడుకలను మహోత్సవంగా మార్చారు.

జన సముద్రం మధ్య ప్రజలతో సన్నిహితంగా మమేకమైన ఎమ్మెల్యే , ఒక్కో అభిమానికి అభివాదం చేస్తూ వారి ఆశీర్వాదాలను స్వీకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజల ప్రేమాభిమానాలే తనకు అసలైన శక్తి అని పేర్కొంటూ, మైలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి శిఖరాలకు తీసుకెళ్లే దిశగామరింతకృషిచేస్తానని ఆయన ధృవీకరించారు.

ఈ మహోత్సవ వాతావరణంలో ప్రముఖ ప్రజా నాయకుడు ముప్పిడి నాగేశ్వర రెడ్డి ప్రత్యేకంగా పాల్గొని, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ను కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ, విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకుడిగా కృష్ణ ప్రసాద్ కు ప్రత్యేక గుర్తింపు పొందారని, ఆయన నాయకత్వంలో మైలవరం నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత వేగంగా దూసుకుపోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

వేడుకల సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగగా, సాంస్కృతిక కార్యక్రమాలు, నినాదాలతో మార్మోగిన వాతావరణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ప్రతి క్షణం హర్షధ్వానాలతో మారుమోగిన ఈ వేడుకలు, నాయకుడిపై ప్రజల అపారమైన అభిమానానికి మరోసారి అర్థం పట్టాయి.

# తమిళనాడు మత్స్యకారుల అక్రమ వేటకు శాశ్వత అడ్డుకట్టే లక్ష్యం

**- మత్స్యకారుల భాగస్వామ్యంతో పటిష్ట వ్యవస్థకు ప్రభుత్వం కసరత్తు**
**- జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల**
**- జూన్ 15లోగా 4 హైస్పీడ్ బోట్ల కొనుగోలు ప్రత్యేక బృందాలతో గస్తీ ముమ్మరం**
**- మత్స్యకారుల సంక్షేమానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా పత్రికా విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల**



**నెల్లూరు, ఏప్రిల్ 9,, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల మత్స్యకారుల అక్రమ వేట సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల స్పష్టం చేశారు. మత్స్యకారుల అభిప్రాయాల మేరకు పటిష్టమైన వ్యవస్థను రూపొందించేందుకు ప్రభుత్వం వేగవంతమైన చర్యలు చేపడుతోందన్నారు.

నెల్లూరు టౌన్‌హాల్లో తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాలకు చెందిన 162 గ్రామాల మత్స్యకార కాపులు, మత్స్యకారులతో కలెక్టర్ హిమాన్సు శుక్ల, ఎస్పీ డా. అజితా వేజండ్ల ముఖాముఖీ సమావేశం నిర్వహించారు.

తొలుత మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ డా. శాంతి అజెండాలోని అంశాలను వివరించగా, ప్రధానంగా పీఎంఎంఎస్‌వై పథకం కింద రూ.1.20 కోట్లతో నాలుగు హైస్పీడ్ బోట్ల కొనుగోలు, లబ్ధిదారుల ఎంపిక, బోట్ల రకం ఎంపిక, నిర్వహణ మరియు మరమ్మతులపై చర్చ జరిగింది.

ఈ సందర్భంగా నాలుగు జిల్లాల నుంచి విచ్చేసిన మత్స్యకార గ్రామాల కాపులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ 650 హెచ్‌పి సామర్థ్యం గల స్టీల్ బోట్లనే కొనుగోలు చేయాలని, వాటి నిర్వహణను ప్రభుత్వమే భరించాలని సూచించారు. మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలోని బోట్లకు రిపేర్లు చేయాలని, గస్తీ బోట్లలో పనిచేసే మత్స్యకారులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. తీర గస్తీ బాధ్యత పూర్తిగా ప్రభుత్వమే తీసుకోవాలని, సబ్సిడీ పెంచితే తామే బోట్లు కొనుగోలు చేసేందుకు సిద్ధమని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా తమిళనాడు జాలర్ల అక్రమ వేట, దాడులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం ముందుకు రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల మత్స్యకారుల అక్రమ ప్రవేశాన్ని పూర్తిగా అడ్డుకునేందుకు పటిష్ట వ్యవస్థను రూపొందించేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోందన్నారు. ఈ క్రమంలో దక్షిణ కోస్తా నాలుగు జిల్లాల తీరప్రాంతంలోని 23 మండలాల మత్స్యకారులతో ప్రత్యేకంగా సమావేశమై వారి అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. తమిళనాడు బోట్లను ఎలా అడ్డుకోవాలి, పట్టుకున్న తర్వాత ఏం చేయాలి, ఎంతకాలం ఉంచాలి వంటి అంశాలపై చర్చించామని వివరించారు.

నాలుగు జిల్లాలకు నాలుగు హైస్పీడ్ బోట్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. తిరుపతి జిల్లాకు ఒకటి, నెల్లూరు జిల్లాకు రెండు, బాపట్ల జిల్లాకు ఒక బోటును మంజూరు చేయగా, ప్రకాశం జిల్లాకు కూడా బోటు మంజూరు చేసేలా ప్రతిపాదనలు పంపుతున్నామని చెప్పారు. ఈ బోట్లు 650 హెచ్‌పి సామర్థ్యంతో స్టీల్ బోట్లు కొనుగోలు చేయాలని మత్స్యకారులు ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ బోట్లు కేవలం తీర గస్తీ కోసం మాత్రమే వినియోగిస్తామని, చేపల వేటకు ఉపయోగించబోమని మత్స్యకారులు స్పష్టం చేసినట్లు చెప్పారు. బోట్ల నిర్వహణ ఖర్చుపై అంచనా సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు.

తీర గస్తీ బలోపేతానికి పోలీసు, మెరైన్, మత్స్య, అటవీశాఖల సమన్వయంతో పాటు స్థానిక మత్స్యకారుల భాగస్వామ్యాన్ని కల్పిస్తామని కలెక్టర్ చెప్పారు. బోట్లను సంరక్షించుకోవడానికి బోట్ల కొనుగోలులో భాగస్వామ్యం చేసేందుకు పదిమంది మత్స్యకారుల పేర్లు ఇవ్వాలని సూచించినట్లు తెలిపారు. మెరైన్ పోలీసుల ఆధ్వర్యంలోని బోట్లలో మన జిల్లాకు చెందిన మూడు బోట్లను రిపేర్లు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జూన్ 15లోగా కొత్త బోట్లు సిద్ధం చేసి పటిష్ట గస్తీ వ్యవస్థను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈనెల 12వ తేదీ ఆదివారం లోపు మత్స్యకారులంతా బోట్ల కొనుగోలుకు సంబంధించి పదిమంది లబ్ధిదారుల పేర్లను, వాట్సాప్ గ్రూప్ తయారు చేసేందుకు ఒక్కొక్క మండలం నుంచి ఒక్కొక్క మత్స్యకారుని పేరును తీర్మానించుకుని తమకు జాబితా అందించాలని కలెక్టర్ సూచించారు.

**మత్స్యకారుల కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపు**

మత్స్యకారులతో నేరుగా సంబంధాల కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తీరప్రాంతంలోని 23 మండలాల నుంచి ఒక్కొక్కరు చొప్పున 23 మంది సభ్యులతో ఈ గ్రూపు ఏర్పాటుచేసి, తాను, ఎస్పీ సభ్యులుగా ఉంటామని చెప్పారు. మత్స్యకారులు తమ సమస్యలను నేరుగా తెలియజేసేందుకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సమస్యలపై తమను ఎప్పుడూ సంప్రదించాలన్నా మత్స్యకారులు ఈ గ్రూపును వినియోగించుకోవచ్చని, లేదా నేరుగా తనను కలవచ్చని తెలిపారు. మత్స్యకారులకు సంబంధించి ప్రభుత్వం తరఫున ఈ నిర్ణయం తీసుకున్నా ఈ గ్రూపులో తెలియజేస్తామని, గ్రూపులోని సభ్యులందరూ మిగిలిన వారికి తెలియజేయాలని సూచించారు.

**నమ్మకం ఉంచండి,మీకు తోడుగా ఉంటా**
**మత్స్యకారుల్లో ఉత్సాహం నింపిన కలెక్టర్**

మత్స్యకారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, తాను కలెక్టర్ కాకముందు ఆరేళ్లపాటు 70 దేశాల్లో సముద్రంలో పనిచేసిన అనుభవంతో మత్స్యకారుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. 20 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడమే తన లక్ష్యమని తెలిపారు. తాను ఉన్నా లేకపోయినా సమస్య లేకుండా ఉండే విధంగా పటిష్ట వ్యవస్థను ఏర్పాటుచేస్తామని చెప్పారు. భవిష్యత్తులో తీరప్రాంతాల్లో ఏర్పడే పరిశ్రమల ద్వారా మత్స్యకార యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, వారి విద్యకు కూడా సహకరిస్తామని హామీ ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచాలని.. ప్రభుత్వం పక్షాన అన్ని విధాల తోడుగా ఉంటానని కలెక్టర్ ఈ సందర్భంగా మత్స్యకారులకు భరోసా ఇచ్చారు.

ఎస్పీ డా. అజితా వేజండ్ల మాట్లాడుతూలి తమిళనాడు బోట్ల అక్రమ వేటకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై ఒక ప్రత్యేక కమిటీని నియమించుకునేందుకు మత్స్యకారులు ముందుకు రావాలని ఎస్పీ డా.అజితా వేజండ్ల సూచించారు. తమిళనాడు బోట్లను పట్టుకున్న తర్వాత ఏం చేయాలి, ఎన్నిరోజులు ఉంచుకోవాలి, ఎన్ని కిలోమీటర్లు గస్తీ తిరగాలి వంటి అంశాలపై నిర్ణయం తీసుకునేందుకు అధికారులు, మత్స్యకారులతో ఒక కమిటీ ఏర్పడితే విధివిధానాలు తయారుచేసుకోవచ్చని ఎస్పీ అన్నారు.

ఈ సమావేశంలో ఎఎస్‌పి సౌజన్య, డిఎఫ్‌వో మహబూబ్ బాషా, డిఆర్‌వో విజయ్‌కుమార్, డా. శాంతి, నెల్లూరు, కావలి ఆర్డీవోలు అనూష, ఎలీషా, మత్స్యశాఖ అధికారులు చాంద్ బాషా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో గ్రామసభ నిర్వహణ

**మొగల్తూరు ఏప్రిల్ 9**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం నార్త్ సచివాలయంలో గురువారం గ్రామసభ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీ ప్రత్యేక అధికారిని డిప్యూటీ తాసిల్దార్ సుగుణ సంధ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు, గ్రామసభలో నిషేధిత భూముల జాబితా పై అభ్యంతరాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించగా రైతుల నుండి మొత్తం ఐదు అర్జీలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు,


ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ సుగుణ సంధ్య మాట్లాడుతూ, ప్రభుత్వం నిబంధనల ప్రకారం నిషేధిత భూముల జాబితాను పారదర్శకంగా తయారు చేస్తామని తెలిపారు, రైతులు తమకు ఉన్న అభ్యంతరాలను సరైన ఆధారాలతో సమర్పిస్తే వాటి నిసమగ్రంగా పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు, గ్రామస్తులు ఎలాంటి సందేహాలు ఉన్న గ్రామ సభ ద్వారా తెలియజేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పేరుపాలెం వెంకన్న, ఎండోమెంట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సబ్ రిజిస్టర్ కార్యాలయం




సీనియర్ అసిస్టెంట్ ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి గంగాభవాని, వీఆర్వో సుభాషిని, వీఆర్ఏ ప్రసాద్, తదితరులు రైతులు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు కార్యాలయ సిబ్బంది స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు సమస్యలపై వినతి





**మార్కాపురం ఏప్రిల్ 9 (జన సముద్రం న్యూస్)**

మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ విజయ సునీతను కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సైదా సారథ్యంలో గురువారం కలెక్టరేట్‌లో జరిగిన ఈ భేటీలో నాయకులు శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు.

ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ మార్కాపురం జిల్లా సాధన కోసం జరిగిన 65 రోజుల ఉద్యమాన్ని వివరించారు. వెనుకబడిన ప్రాంతంగా ఉన్న మార్కాపురంలో నెలకొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

భూ కబ్జాలు జరగకుండా రెవిన్యూ వ్యవస్థను కట్టుదిట్టం చేయాలని, గతంలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకున్న విషయాన్ని ప్రస్తావించారు.


అసంపూర్తిగా ఉన్న షాది ఖానా నిర్మాణాన్ని పూర్తి చేయాలని, వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పట్టణానికి దగ్గరలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం కలెక్టరేట్ దూరంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

అన్ని సమస్యలను విన్న కలెక్టర్ విజయ సునీత తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో షేక్ మహబూబ్ వలి, సయ్యద్ ఇమ్రాన్, వీరేపల్లి గోపాల్ రెడ్డి, షేక్ రెహనాబాను, షేక్ హుస్సేన్, జీవయ్య, షేక్ ఖాసిం, షేక్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ హైదరాబాద్ గౌరవ సలహాదారుగా సతీష్ రెడ్డినాలుగు దశాబ్దాల పాటు భారత రక్షణ మరియు ఏరోస్పేస్ రంగాలలో అపార అనుభవం రక్షణ రంగంలో సరికొత్త ఆవిష్కరణలు చేపట్టే విద్యార్థులకు మరియు పరిశోధకులకు మార్గదర్శకత్వం.



**నెల్లూరు, ఏప్రిల్ 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

హైదరాబాద్ ఎల్ ఎల్ టి హెచ్ పరిశోధన మరియు అభివృద్ధి ఆ రండివిభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఒక కీలక అడుగు పడింది. భారత జాతీయ భద్రతా సలహా మండలి ఎన్ ఎస్ఏ బిసభ్యులు మరియు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ మాజీ ఛైర్మన్ డాక్టర్ జి. సతీష్ రెడ్డి ఐఐటీ హైదరాబాద్‌కు గౌరవ సలహాదారుగా నియమితులయ్యారు.

దాదాపు నాలుగు దశాబ్దాల పాటు భారత రక్షణ మరియు ఏరోస్పేస్ రంగాలలో డాక్టర్ సతీష్ రెడ్డి అందించిన సేవలు అజరామరం. దేశ రక్షణ వ్యవస్థ స్వయం సమృద్ధి సాధించడంలోనూ, అత్యాధునిక క్షిపణి సాంకేతికతను అభివృద్ధి చేయడంలోనూ డాక్టర్ సతీష్ రెడ్డి పోషించిన పాత్ర అద్వితీయం. ఇప్పుడు ఆయన అపారమైన అనుభవం ఐఐటీ హైదరాబాద్‌లోని పరిశోధనలకు కొత్త జవజీవాలను అందించనుంది. రక్షణ రంగంలో సరికొత్త ఆవిష్కరణలు చేపట్టే విద్యార్థులకు మరియు పరిశోధకులకు ఆయన మార్గదర్శకత్వం కొండంత స్ఫూర్తినిస్తుందని ఐఐటీ హైదరాబాద్ పేర్కొంది. సాంకేతిక రంగంలో గ్లోబల్ హబ్‌గా ఎదుగుతున్న ఐఐటీ హైదరాబాద్‌కు డాక్టర్ సతీష్ రెడ్డి వంటి దిగ్గజ శాస్త్రవేత్త సలహాదారులుగా నియామకంపై విద్యా మరియు పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# 22వ వార్డు లో సమస్యల పరిశీలన

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 9;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 22వ వార్డు లో వడ్డెర బజార్లో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మునిస్పాలిటీ పురపాలక సంఘం (డి ఇ) రాఘవ, (ఎఇ) సంజీవయ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు సమస్యలను పరిశీలించటం జరిగింది.

# న్యాయరంగం పట్ల యువత ఆసక్తి చూపడం అభినందనీయం

## :- జిల్లా జడ్జి శ్రీనివాస్



**నెల్లూరు, ఏప్రిల్ 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ఇటీవల జూనియర్ సివిల్ న్యాయాధికారిగా ఎంపికైన కావలికి చెందిన దరిశి వెంకట సత్య ధనుష, జిల్లా జడ్జి శ్రీనివాస్ ను జిల్లా కోర్టు ప్రాంగణంలోని ఆయన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా సత్య ధనుష, జిల్లా జడ్జిని పుష్పగుచ్ఛంతో సాదరంగా గౌరవించారు. అనంతరం జిల్లా జడ్జి, సత్య ధనుషతో పాటు ఆమె తండ్రిని సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయరంగం పట్ల యువత ఆసక్తి చూపడం అభినందనీయమని శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయ సేవలో యువత ముందుకు రావడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని, న్యాయబద్ధత మరియు నిజాయితీతో ప్రజలకు సేవ చేయాలని ఆయన సూచించారు. అలాగే, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులు ఎదిగి న్యాయరంగంలో ఉన్నత స్థానాలను అధిరోహించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.




# జనగణపై శిక్షణ

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.09.**

స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం జనగణపై శిక్షణా కార్యక్రమాన్ని తహసిల్దార్ బి.లోకరాజు, ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జనాభా లెక్కలను చేసే విధానాన్ని సిబ్బందికి వివరించారు.

# ఉపాధి పనుల్లో పురోగతి



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.09.**

మండలానికి కేటాయించిన లక్ష్యం మేరకు జాతీయ ఉపాధి పనుల్లో పురోగతి కనబడుతుందని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పేర్కొన్నారు.

గురువారం ఆయన మండలంలోని డోకిపర్రులో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించి, కార్మికుల హాజరు వివరాలను అటెండెన్స్ యాప్ ద్వారా సమీక్షించారు. పనుల నాణ్యతతో పాటు నిర్ణీత సమయానికి ఆ పనులను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

# వీఆర్ఏలకు పే స్కేలు జీతాలు,అమలు చేసి, అర్హత కలిగిన వారికి వీఆర్వో, రికార్డ్ అసిస్టెంట్ పదవులకు వన్‌టైం సెటిల్మెంట్ ద్వారా ప్రమోషన్లు ఇవ్వాలి.

- సిఐటియు ఆధ్వర్యంలో కుకునూరు తహశీల్దార్‌కు వినతిపత్రం.
- ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్.
- సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్

**కుకునూరు ఏప్రిల్ 9 2026,**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ**

గ్రామ రెవెన్యూ సహాయకులకు మినిమం పే స్కేల్ అమలు చేసి ప్రమోషన్లు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కుకునూరు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 19,359 మంది వీఆర్ఏలు రెవెన్యూ వ్యవస్థలో దిగువ స్థాయిలో పనిచేస్తూ ప్రజలకు నిత్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తక్కువ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2018లో అప్పటి ప్రభుత్వం వేతనాలను రూ.6,500 నుండి రూ.10,500లకు పెంచి, డిఏ



కూడా ఇచ్చినప్పటికీ, అనంతరం వచ్చిన ప్రభుత్వం వేతనాలను పెంచకపోగా డిఏను కూడా ఉపసంహరించి రికవరీ చేయడం వీఆర్ఏలపై అన్యాయమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతైనా వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా గత 22 నెలలుగా ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని విమర్శించారు. వీఆర్ఏలు పార్ట్‌టైం ఉద్యోగులైనా రాత్రింబగళ్లు తేడా లేకుండా పనిచేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా నైట్ వాచ్మెన్, అటెండర్ డ్యూటీలు వేయడం, రీ సర్వే పేరుతో ఇతర ప్రాంతాలకు పంపించడం వల్ల అదనపు పని భారం పెరిగిందన్నారు. ఈ పనులకు తగిన టిఏ, డిఏలు ఇవ్వకపోవడంతో వీఆర్ఏల కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఎనిమిదేళ్లుగా జీతాలు పెరగకపోవడంతో జీవన వ్యయం పెరిగి పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేస్తున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇప్పటికీ అమలు చేయకపోవడం విచారకరమన్నారు. చదువుకున్న వీఆర్ఏలు వీఆర్వో ప్రమోషన్ల కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ప్రధాన డిమాండ్లలో భాగంగా వీఆర్ఏలకు వెంటనే పే స్కేలు జీతాలు అమలు చేయడం, అర్హత కలిగిన వారికి వీఆర్వో, రికార్డ్ అసిస్టెంట్ పదవులకు వన్‌టైం సెటిల్మెంట్ ద్వారా ప్రమోషన్లు ఇవ్వడం, ఏళ్ల తరబడి నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించడం, అటెండర్ మరియు నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటాను పెంచడం, అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల పట్ల న్యాయమైన కోర్కెలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు,వీఆర్ఏ యూనియన్ కార్యదర్శి కురాకుల మోహన్ రావు, వి.ఆర్.ఏ లు భూక్య చందు,ఇరకంరాజు,మధు,శ్రీనాద్,మారుతి,సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# పెద్దమద్యం కేజీబివి విద్యార్థి జ్వరంతో మృతి

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 09 ఏప్రిల్ :-**

పెద్దమండెం కేజీబివి విద్యార్థిని మృతి చెందడం బుధవారం రాత్రి వెలుగు చూసింది. మృతిపై కుటుంబకుల కథనం... పెద్దమండ్యం కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో చదువుతున్న ముసలికుంట గ్రామానికి మల్లికార్జున కుమార్తెకు జ్వరం రావడంతో బుధవారం సిబ్బంది అతన్ని పిలచి విద్యార్థినిని వెంట పంపించేశారు. ఆయన తన బిడ్డను ముసలికుంటకు తీసు కెళ్లే క్రమంలో విద్యార్థినికి ఎక్కువగా జ్వరం రావడంతో దారిలో ఓ డాక్టర్ దగ్గరకు వెళ్లారు. ఆయన పరిశీలించి, వెంటనే పెద్దాస్పత్రికి వెళ్లాలని సూచించినట్లు సమాచారం. బాలికను ఇంటికి తీసుకెల్లి, అనంతరం అక్కడి నుంచి మరో ఆస్పత్రికి తరలిస్తుండగా దారిలోనే



ఆ విద్యార్థిని మృతి చెందిందని తెలిసింది. కేజీబివి విద్యార్థిని మృతి చెందడం మండలంలో కలకలం రేపుతోంది. విద్యార్థిని మృతికి గల కారణాలను పోలీసులు దర్యాప్తు అనంతరం వెల్లడించాల్చి ఉంది.

# యదేచ్చగా కోడిపందాలు నిర్వహణ



**మొగల్తూరు ఏప్రిల్ 9**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం వారతిప్ప గ్రామంలో యదేచ్చగా కోడిపందాలు నిర్వహణ జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది, గ్రామ పరిసర ప్రాంతాల్లో కోడిపందాలు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున నగదు చేతులు మారుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కోడిపందాలు నిషేధించినప్పటికీ ఈ ప్రాంతంలో మాత్రం నిర్భయంగా నిర్వహించడం చట్టంపై నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని స్థానికుల అన్నారు,

పందాల కారణంగా యువత చెడు అలవాట్లకు లోనవుతున్నారని, కుటుంబాల్లో ఆర్థిక సమస్య తలెత్తుతున్నాయని పేర్కొన్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి కోడిపందాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి అక్రమ కార్యక్రమాలను పూర్తిగా అరికట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# మహిళ మెడలోని 4 సవర్ల బంగారు చైన్ చోరీ

**నెల్లూరు, (నాయుడుపేట)**
**ఏప్రిల్ 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నాయుడుపేట పట్టణ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో దుకాణం నడుపుతున్న ఓ మహిళను మభ్యపెట్టి ఆమె మెడలోని నాలుగు సవర్ల బంగారు చైన్ లాక్కొని పరారైన సంఘటన గురువారం జరిగింది. వివరాల మేరకు గిరిజమ్మ అనే మహిళ శ్రీరామ్ నగర్ కాలనీలో జీవనోపాధి నిమిత్తం

చిన్న దుకాణం నడుపుకుంటుంది. ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్ పై వచ్చి వాటర్ ప్యాకెట్లు కావాలని అడిగారు. వాటిని అమ్మడం లేదని చెప్పడంతో చాక్లెట్లు అడిగి తీసుకునే సమయంలో చైన్ స్నాచర్స్ మెరుపు వేగంతో మెడలోని బంగారు



గొలుసును లాక్కొని బైక్ పై పరారయ్యారు. ఆమె ఆ సమయంలో కేకలు వేసిన ఫలితం లేకపోయింది. అత్యధిక వేగంతో వెళ్లిపోవడం జరిగిందని బాధితురాలు ఈ సంఘటనపై ఫిర్యాదు చేసింది. నాలుగు సవర్ల బంగారు ఆభరణం నేడు మార్కెట్లో నాలుగు లక్షలకు పై ధర పలుకుతోంది.

బాధితురాలు చిన్న వ్యాపారం చేసి పైసా పైసా కూడ పెట్టుకుని బంగారు చైన్ దొంగలు పాలు కావడంతో లబో దేబోమంటూ నిస్సహాయతకు గురై దొంగలను పట్టుకొని నాకు న్యాయం చేయండి అని నాయుడుపేట పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సంఘటనపై పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా నాయుడుపేట పట్టణంలో ఆదమరచి చైన్ స్నాచింగ్ సంఘటనలో పునరావృతం అవుతూనే ఉన్నాయి. మహిళలు ఆభరణాలు వేసుకొని ఒంటరిగా పరిస్థితి లేక భయాందోళనకు గురవుతున్నారు.

# హీరో హోండా నూతన షోరూం ను ప్రారంభించిన పంగులూరి అంజయ్య





**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఏప్రిల్ 9;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో హీరో హోండా నూతన షోరూం ను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంగులూరి అంజయ్య తోపాటు షోరూం నిర్వాహకులు పాల్గొన్నారు.

# కోట నెమలిపురి నందు స్వర్ణ గ్రామఆరోగ్యదర్శని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రత్యేక అధికారి

**(జనసముద్రం) (నాయక్ )(రాజుపాలెం ):**

మండలంలోని కోటనెమలిపురి గ్రామంలో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శని మన పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల.ప్రవేశపెట్టిన లిస్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమం . ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా విచ్చేసిన ప్రభుత్వ లిఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర లిశ్రీనివాస్ పంచాయతీ సెక్రెటరీ శ్యాంప్రసాద్ మరియు ముఖ్య అతిథి గ్రామ పెద్దలు సానికొమ్ము కోటారెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించినారు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గ్రామము ఆరోగ్యంగా స్వచ్ఛంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వ శాఖలు అన్ని కలిసి సమన్వయంతో గ్రామ అభివృద్ధిని చేయాలని అప్పుడే గ్రామ ప్రజలు ఆరోగ్యంగా గ్రామంస్వచ్ఛంగా

ఉంటుందని ఆడపిల్లలకు బాల్య వివాహాల చేయకుండా నిరోధించాలని, విద్య పట్ల విద్యార్థులకు మక్కువను కలుగ చేసి డ్రాపౌర్ట్స్ లేకుండా చూడాలని ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు జీవనశైలి వ్యాధుల గురించి 30 నుండి 40 సంవత్సరాలు గల వయసు గల వారికి మధుమేము రక్త చాపము ఉభయసిటీ ఎక్కువగా వస్తున్నాయని వారు జీవనశైలిలో మార్పులు ఆహారంలో మార్పులు తృణధాన్యాలు పీచుగా ఉండే




ఆకుకూరలు కాయలు పండ్లు నడక వ్యాయామము యోగ ధ్యానము ప్రాణాయామం చేసి వ్యాధుల నుండి రక్షించుకోవాలని తెలియపరిచారు.

పంచాయతీ కార్యదర్శి శ్యామ్ ప్రసాద్ చేరు పర్సన్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వ ధ్యేయమని పొడి చెత్త తడి చెత్తను వేరు వేరు చేసి గ్రీన్ అంబాసిడర్లకు ఇవ్వాలని గ్రామంలో ఎక్కడ నీళ్ళు నిలవకుండా ప్రజల సహకరించాలని అన్నారు. గ్రామ పెద్దలు ముఖ్య అతిథి సానికొమ్ము కోటిరెడ్డి మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్నందున ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లావు శ్రీకృష్ణదేవరాయలు పార్లమెంట్ సభ్యులు స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్క అధికారి పాల్గొని గ్రామాన్ని మోడల్ ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు గ్రామంలోని పాఠశాల యొక్క హెచ్ ఎం లు పాల్గొని వారి నివేదికను తెలియపరిచినారు. ఎమ్మెల్యే హెచ్ పి ప్రియదర్శిని హెచ్ పి వి వ్యాక్సినేషన్ గురించి తెలియపరిచి గ్రామంలో 38 మంది బాలికలు ఉన్నారు 24 మంది బాలికలకు గర్భాశయ ముక ద్వారా క్యాన్సర్ రాకుండా వ్యాక్సిన్ ఇచ్చినాము అని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎంలు ఆశాలు గ్రామస్తులు పాల్గొన్నారు మొదలగు వారు పాల్గొన్నారు ఎమ్మెల్ హెచ్ పి ప్రియదర్శిని ఏ ఎన్ ఎంలు నాగమణి శారద యోగా టీచర్ వెంకటరమణ అక్కడికి వచ్చిన వారికి యోగ ధ్యానము ప్రాణయామము యొక్క ప్రాముఖ్యత తెలియపరిచ యోగా చేయించినారు ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ కాంపౌండర్ బిఅంగన్వాడి టీచర్లు పౌష్టికాహారం స్టాలు నిర్వహించి సజ్జలు వాటి ఉపయోగాలు తెలియపరిచారు ఆశా కార్యకర్తలు డ్వాక్రా మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు అక్కడికి వచ్చిన వారందరికీ వడదెబ్బ నివారణ గురించి తెలియపరిచి వైద్య శిబిరం కూడా నిర్వహించే ఆయుష్ మందులను మిగతా మందులను పంపిణీ చేయడం జరిగింది

# నల్లగుట్టపల్లి బీసీ కాలనీ వీధి కుక్కల దాడి లో 14 పొట్టేలు మృతి.



**రామాపురం:జనసముద్రంన్యూస్ 9**

రామాపురం బీసీ కాలనీ గ్రామంలో వీధి కుక్కల దాడి భయాందోళనలకు గురిచేసింది. బుధవారం అర్ధరాత్రి సమయంలో గ్రామానికి చెందిన గంప శ్రీనివాసులు అనే రైతు గొర్రెల కొట్టంలోకి చొరబడ్డ వీధి కుక్కల గుంపు, గొర్రెలపై దాడి చేసి 14 పొట్టేళ్లను చంపేసినాయి.

రైతు తెలిపిన వివరాల ప్రకారం, రాత్రి సమయంలో కుక్కలు గొర్రెలపై దాడి చేసి చంపుతున్నట్లు గమనించాడు. వెంటనే కుక్కలను తరిమివేసినా అప్పటికే 14 పొట్టెల్లు మృతి చెందాయి. ఈ ఘటనతో రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. ఈ నిరుపేద కుటుంబఓ అప్పు చేసి పొట్టెళ్లను మేపుకుంటున్న వారికి ఒకేసారి 14 పొట్టెళ్లు చనిపోవడంతో అతని కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయారు.మృతిచెందిన పొట్టేళ్ల విలువ 2 లక్షలు రూపాయలు ఉంటుందని గ్రామస్థులు తెలిపారు.

ఈ సంఘటనతో గ్రామంలో భయం నెలకొంది. వీధి కుక్కల సంచారం పెరుగుతుండటంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తూ, వెంటనే కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు. అలాగే నష్టపోయిన రైతుకు ప్రభుత్వం తగిన పరిహారం అందించాలని రైతు కుటుంబం లబోదిబోమంటున్నారు.

# ఈనెల 22 నుంచి జరిగే మహాభారత యజ్ఞాన్ని జయప్రదం చేయండి

**రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9**

ఈనెల 22వ తేదీ నుంచి 15 రోజులపాటు జరిగే మహాభారత యజ్ఞాన్ని జయప్రదం చేయాలని మహాభారత కమిటీ సభ్యులు తెలిపారు.

గురువారం మండల కేంద్రమైన రామాపురంలో హరిహరాలయంలో మహాభారత నిర్వహణపై కమిటీ మెంబర్లు సమావేశం ఏర్పాటు చేసి మహాభారత యజ్ఞం జయప్రదం చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు.



2002 వ సంవత్సరం నుంచి కరోనా ఏర్పడిన రెండు మూడు సంవత్సరాలు మినహా ప్రతి ఏడాది మహాభారత యజ్ఞాన్ని జరుగుతున్న దృశ్య ఈ ఏడాది కూడా మహాభారత యజ్ఞాన్ని జయప్రదం చేయాలంటూ కమిటీ మెంబర్లు నిర్ణయం తీసుకున్నారు. గతంలో కొందరు కమిటీ మెంబర్లు చనిపోయిన దృశ్య వారి స్థానంలో మరి కొంతమందిని ఏర్పాటు చేసి విజయవంతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మహాభారత యజ్ఞాన్ని 15 రోజులపాటు హరికథ రూపంలో తిరుపతికి చెందిన శారద అనే కళాకారుని భక్తులకు వివరించనన్నారు.అలాగే రాత్రుల సమయాల్లో మహాభారత నాటకాన్ని పౌరాణికఘట్టాలతోవేషాల రూపంలో చెప్పనున్నారు. ఈ మహాభారతానికి చుట్టుపక్కల గ్రామస్తులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా విశేష సంఖ్యలో పాల్గొంటారు. వచ్చిన వారికి ఉచిత అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి మాజీ సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వనాథరెడ్డి సూర్యనారాయణ రెడ్డి మాజీ సర్పంచ్ ఆంజనేయులు ఎం రెడ్డప్ప రెడ్డి సానపరెడ్డి సుబ్బారెడ్డి ఎం జయరాంరెడ్డి దామోదర నాయుడు ఎంఎల్ వెంకట్రాంరెడ్డి ప్రసాదరెడ్డి ధర్మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆంజనేయులు రామచంద్రారెడ్డి పూజారి నారాయణ యోగాంజనే యారెడ్డి ర బీసీ సుబ్బరాయుడు కంకర మిషన్ హరి. భవనం వెంకట్రాంరెడ్డి మాజీ సర్పంచ్ వెంకటేశు నాగబసిరెడ్డి ఆదేన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐ క్రిష్ణం రాజు నాయక్ ని కలసిన పోలిరెడ్డి సుబ్బారెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9**

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లె మండలం లక్కిరెడ్డి పల్లె పోలీస్ స్టేషన్ నందు సీఐ క్రిష్ణంరాజు నాయుక్ ని మర్యాదపూర్వాంగాకలసి దుశ్యాలు వాతో సన్మానించిన మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి

ఈ సందర్భంగా పోలిరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సీఐ క్రిష్ణం రాజు నాయక్ ఛార్జ్ తీసుకున్నప్పుడు నుండి లక్కిరెడ్డి పల్లె క్రైమ్ రేట్ తగ్గిందని అలాగే మండలోని ఆకతాయులను, పేకాట , బెట్టింగ్ లు అరికట్టెందుకు కృషి చేస్తున్న సీఐ క్రిష్ణం రాజు నాయక్ కి అభినందనలు అని అన్నారు

ఈ కార్యక్రమం లో నియోజకవర్గ మైనార్టీ సెల్ జనరల్ సెకరేటరి ఆరిఫ్, హాస్పిటల్ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, బీసీ నాయకులు బాబు స్టూడియో విజయ్ భాస్కర్, పఠాన్ సాదుల్ల, గోర, గురుమూర్తి, అశోక్,మాజీ డీలర్ వెంకటేష్, గంగరాజు, వల్లెపు నాగార్జున తదితరులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# 16 ఎకరాలు ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్

**అమడగూరు జనసముద్రం న్యూస్**



ఏప్రిల్ 8 అమడగూరు మండల పరిధిలోని కసుందరం గ్రామపంచాయతీ పరిధిలోని కంచనగారిపల్లి గ్రామం సర్వే నంబర్ 453 లో ఉన్న పశువులు మాన్యం భూమి అక్రమనకు గురవుతుందని వెంటనే ప్రభుత్వ భూమిని రక్షించాలని కోరుతూ గ్రామస్తులు ఆర్ సి పి నాయకులకు శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్ కు వినపత్రం సమర్పించారు .

గ్రామస్తులు వివరాలు ప్రకారం సర్వేనెంబర్ 453 దాదాపు 16 ఎకరాలు పశువుల మన్యం భూమిని కొందరు భూస్వాములు అక్రమంగా కబ్జా చేసి తమ స్వాధీనంలో సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు ఈ విషయాన్ని ఇప్పటికే మూడుసార్లు మూడు సంవత్సరాల క్రితం అప్పటి తాసిల్దార్ దృష్టిలో తీసుకెళ్లినట్లు తెలిపారు అప్పుడు తాసిల్దార్ ఆదేశాల మేరకు సంబంధిత భూమి పై సర్వే నిర్వహించి హద్దులు కూడా ఏర్పాటు చేశారని అక్రమణా దారులకు పిలిపించి ఆ భూమిలోకి ప్రవేశించద్దని స్పష్టంగా హెచ్చరించినట్లు గ్రామస్తులు గుర్తు చేశారు అయితే ఆ హెచ్చరికకు పట్టించుకోకుండా మళ్ళీ అదే భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎవరైనా ప్రశ్నిస్తే ఎవరితోనైనా చెప్పుకోండి అంటూ బెదిరింపులకు దిగుతున్నారని దీని వల్ల గ్రామ ప్రజల్లో భయం నల్లగున్నట్లు తెలిపారు పశువుల మన్యం భూమి గ్రామ పశువులు మేత అవసరాలకు ఎంతో కీలకమైందని ఇలాంటి ప్రభుత్వం భూములు ఆక్రమణకు గురికావడం ఆందోళన కరమని పేర్కొన్నారు కనీసం ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు సంబంధిత శాఖలో జోక్యం చేసుకొని భూములు పూర్తిగా స్వాధీనం చేసుకుని అక్కడ ప్రభుత్వ భూమి అక్రమ నిషేధమని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు

# మనస్థాపానికి గుర్రై వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్9**

లక్కిరెడ్డిపల్లి మండలంలోని కోనంపేట గ్రామానికి చెందిన ఎలుగోటి రామకృష్ణ (55) అనే వ్యక్తి మనస్థాపానికి గుర్రై శుక్రవారం ఇంటిలో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మృతుడు రామకృష్ణ ఓ ప్రైవేట్ స్కూల్లో టీచర్ గా పని చేస్తూ ఇటీవల మానేసి తన పొలం వద్ద వెళ్లి పొలం పనులు చేసుకొని ఇంటికి వాడని తెలియజేశారు యధావిధిగా ఈరోజు కూడా పొలం వద్దకు వెళ్లి పనులు చూసుకొని ఇంటికి వచ్చి మధ్యాహ్నం ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు, పోలీసులు తెలిపారు వయసు పై పడటంతో ఆరోగ్యరీత్యా వారంలో రెండు రోజులు హాస్పిటల్ కి వెళ్లి వచ్చేవాడని తెలిపారు ఈ మేరకు బాడీని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ట్రస్ట్ బోర్డు సభ్యులు హనుమంతరావుకి శుభాకాంక్షలు తెలిపిన లంకా సత్యనారాయణ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 9 ద్వారక తిరుమల.**



గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సహాకారంతో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమితులైన చింతమనేని హనుమంతరావుని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ, టిడిపి శ్రేణులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించి ,స్వామివారి ప్రసాదాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి యేపూరి దాలయ్య , గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజి , నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ ,మండల ఐ టి డి పి అధ్యక్షులు ఏపూరి కిషోర్ ,మండల పార్టీ నాయకులు, నాదెళ్ల వెంకటేశ్వరరావు ,దేవరపల్లి హేమంత్ , పాకనాటి శ్రీమన్నారాయణ , గోరంట్ల చంద్రశేఖర్ , గువ్వల మావుళ్ళ రావు ,అందుగుల రాములు , బొండాడ స్వామి, బోట్ల సాయి ఏపూరి రాధాకృష్ణ ,తదితరులున్నారు.

# పోషణ పఖ్వాడా పోస్టర్ ఆవిష్కరించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా




**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 9:**

జిల్లాలో పిల్లలకు నాణ్యమైన పోషణ, ప్రాథమిక విద్యను అందించేందుకు పోషణ పఖ్వాడా కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. గురువారం అమరావతి లో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ పోషణ పఖ్వాడా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ ఉమాదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు "చిన్నారుల ఆరోగ్యాన్ని, ఆహారపు స్థితిని మెరుగుపరచడం ద్వారా రాబోయే తరం పటిష్ఠంగా పెరగాలి. పోషణ పఖ్వాడా వంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంచడంలో కీలకంగా ఉంటాయి" అని అన్నారు. జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన మౌలిక వసతులు, పోషకాహారంతో కూడిన భోజనాల సరఫరా, నాణ్యమైన విద్యా వాతావరణం కల్పిస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# ఎన్యూమరేటర్లు గృహ గణన సర్వే పై 3 రోజులు శిక్షణ తహశీల్దార్ నాగరాజు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 09,**





ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలో జనగణన 2027 లో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో మొదటి బ్యాచ్ ట్రైనింగ్ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఛార్జ్ ఆఫీసర్ మరియు తహశీల్దార్ ఎన్. నాగరాజు మరియు అడిషనల్ చార్జ్ ఆఫీసర్ ఎంపీడీవో కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మొదలైనది.

పై కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ సెన్సస్ ఇన్చార్జ్ సోను యాదవ్ హాజరయ్యారు, ఈ ట్రైనింగ్ లో మొదటి దశలో చేయవలసిన హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ (హెచ్ ఎల్ ఓ) దానికి సంబంధించి ప్రాథమిక భావనలు గురించి ఫీల్డ్ ట్రైనర్స్ రఫీ మరియు కె. ప్రసాద్, మొదటి బ్యాచ్ 50 మందికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ, జి.వరప్రసాదరావు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ద్వారకా తిరుమల దేవస్థానంలో నకిలీ టికెట్ల వ్యవహారంలో కీలక నిందితుల అరెస్టు.

**జన సముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా ఏప్రిల్ 9 ద్వారకాతిరుమల.**





మార్చి 15వ తేదీన మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నకిలీ టికెట్లను కౌంటర్ ద్వారా భక్తులకు విక్రయించినట్లు, రూ.200 విలువ గల 61 నకిలీ టికెట్లు స్వాధీనం చేసినట్లు దేవస్థానం ఈవో భద్రాజీ ఫిర్యాదు చేయగా, ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రారంభంగా దేవస్థానం టికెట్ కౌంటర్‌లో పనిచేస్తున్న ఐనంపూడి సాయి జగన్నాథ రాజు మరియు సెక్యూరిటీ గార్డు మేక సతీష్‌లపై కేసు నమోదు చేయబడింది. ప్రధాన నిందితుడు సాయి జగన్నాథ రాజు పరారీలో ఉండటంతో, దర్యాప్తు అధికారి భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. కృష్ణ , సెక్యూరిటీ గార్డు మేక సతీష్‌తో పాటు సముద్రాల శేష బాబును అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

ప్రధాన నిందితుడు పరారీలో ఉండటంతో, ఈ కేసును సవాలుగా తీసుకున్న ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, ఏలూరు డి.ఎస్.పి , డి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. భీమడోలు సీఐ పి. కృష్ణ , ద్వారకాతిరుమల ఎస్సై టి. సుధీర్ మరియు సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ఐనంపూడి సాయి జగన్నాథ రాజుతో పాటు,

ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న మరిన్ని ఆరుగురు దేవస్థానం సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడు సాయి జగన్నాథ రాజును విచారించగా, దేవస్థానం అకౌంట్స్ విభాగంలో కంప్యూటర్ సూపర్వైజర్‌గా పనిచేస్తున్న ములగాల రమేష్‌తో కలిసి, రమేష్ స్నేహితుడైన తాడేపల్లిగూడెం కు చెందిన ముత్యాల నాగ వెంకట సత్య శ్రీనివాసరావు సహకారంతో నకిలీ టికెట్ల సాఫ్ట్వేర్ రూపొందించి, వాటిని ప్రింట్ తీసుకుని కౌంటర్ల ద్వారా భక్తులకు విక్రయిస్తూ అక్రమంగా డబ్బు సంపాదించినట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంలో మరికొంత ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ,సెక్యూరిటీ సిబ్బంది కూడా పాలుపంచుకున్నట్లు తేలింది.

దీనితో మొత్తం 7 మంది కీలక నిందితులను గురువారం అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటికే A3 సముద్రాల శేషబాబు మరియు A4 మేక సతీష్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు.

నిందితులవద్ద నుంచి నకిలీ టికెట్లు ముద్రించేందుకు ఉపయోగించిన డెల్ ల్యాప్‌టాప్, టీవీఎస్ థర్మల్ ప్రింటర్ మరియు 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరెవరైనా ప్రమేయం ఉన్నట్లు తేలితే వారిపై కూడా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

ముద్దాయిలు.

A1. ఐనంపూడి సాయి జగన్నాథ రాజు, 26 ద్వారకాతిరుమల (దేవస్థానం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి)

A2. ములగాల రమేష్, 44 (దేవస్థానం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి)

A5. తొంటపాక సత్యనారాయణ 45 ద్వారకాతిరుమల (దేవస్థానం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి)

A6. ఉప్పలపాటి శ్రీనివాసు, 38 పెరుగు గూడెం గ్రామం, దెందులూరు మండలం (దేవస్థానం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి)

A7. కీర్తి అశోక్ కుమార్, 24 కొమ్మర గ్రామం, ద్వారకాతిరుమల మండలం (దేవస్థానం సెక్యూరిటీ గార్డు)

A8. మానుకొండ ఆంజనేయులు 33 కొమ్మర గ్రామం, ద్వారకాతిరుమల మండలం (దేవస్థానం సెక్యూరిటీ సూపర్వైజర్)

A9. ముత్యాల నాగ వెంకట సత్య శ్రీనివాసరావు,45 ఉప్పాకపాడు గ్రామం, ఉంగుటూరు మండలం (సాఫ్ట్వేర్ ఇంజనీర్).

# ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు సర్వం సిద్ధం: ప్రిన్సిపాల్ శ్యామలా దేవి



**రామాపురం, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 09:**

అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకై ఈ నెల 12వ తేదీ (ఆదివారం) నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 12-00 గంటల వరకు జరుగుతుందని, విద్యార్థులు గంట ముందుగానే అనగా ఉదయం 9-00 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆమె సూచించారు. అభ్యర్థులు ఇప్పటికే విడుదల చేసిన హాల్ టిక్కెట్లను వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని, పరీక్షా నిబంధనలను పాటిస్తూ సకాలంలో హాజరుకావాలని కోరారు. ముఖ్యంగా, దరఖాస్తు చేసుకున్న 6వ తరగతి విద్యార్థులకు పరీక్షా విధానం మరియు ఓఎంఆర్ (OMR) షీట్ నింపే విధానంపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 10వ తేదీ, శుక్రవారం ఉదయం 10-00 గంటలకు పాఠశాల ఆవరణలో ప్రత్యేక ఓరియంటేషన్ క్లాస్ నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ పాఠశాలలో నాణ్యమైన విద్యను ఆంగ్ల మాధ్యమంలో ఉచితంగా అందించడం జరుగుతుందని , ప్రవేశ పరీక్షలో సాధించిన మెరిట్ మరియు రిజర్వేషన్ నిబంధనల ఆధారంగానే సీట్ల కేటాయింపు జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. - శ్యామలా దేవి, ప్రిన్సిపాల్, ఏపీ ఆదర్శ పాఠశాల, రామాపురం.

# అంతా నా ఇష్టం

**- ఆఫీసుకిరాడు. అడిగితే ఫీల్డ్ వర్క్.. కార్యాలయంలో ఎప్పుడూ ఖాళీ కుర్చీయే**
**- పంచాయతీ కార్యదర్శిపై ప్రజలు ఆగ్రహం... చర్యలు తీసుకోవాలని డిమాండ్**




**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 9**

ఎమ్మిగనూరు మండల పరిధిలోని ఏనుగుబాల గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ విధుల నిర్వహణలో అంతా నా ఇష్టం అన్నట్లు వ్యవహరిస్తున్నాడని, కార్యాలయానికి ఇష్టం వచ్చినట్లు రావడం, ఇష్టం వచ్చినట్టు వెళ్ళిపోతుండడంతో తాము తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు..

ముఖ్యంగా తాము పనివేళలో సచివాలయానికి వెళ్లిన అనేక సందర్భాలలో కాళీ కుర్చీయే దర్శనమిస్తోందని, అప్పుడు తాము సదరు అధికారిని ఫోన్లో సంప్రదించగా ,,నేను ఫీల్డ్ వర్క్, లో ఉంటున్నాను.. వస్తే వస్తాను లేకపోతే రాలేను అనే సమాధానం చెబుతున్నాడని ప్రజలు వాపోతున్నారు.. గతంలో సమయం ఉదయం 11:30 లేదా 12 గంటలు అయినా కూడా సచివాలయం తలుపులు గేట్లు మూసి ఉండడంతో మాజీ సర్పంచ్ శంకరయ్య సచివాలయానికి తాళాలు వేసిన సందర్భాలు ఉన్నాయని అయినప్పటికీ ఆ పంచాయతీ సెక్రటరీ తన వైఖరిని మార్చుకోలేదని ఇలా అయితే తమ పరిస్థితి ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.. పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్య వైఖరితో గ్రామంలో పరిపాలన పూర్తిగా స్తంభించిందని అభివృద్ధి పనులు నిలిచిపోయాయని గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.. ఈ క్రమంలో గ్రామంలో పంచాయతీ వ్యవస్థ పనితీరుపై తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అభివృద్ధి నిధులు వినియోగంపై కూడాపారదర్శకతలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.. ఇప్పటికైనా సదరు పంచాయతీ సెక్రెటరీ నిర్లక్ష్య వైఖరిపై పై స్థాయి అధికారులు స్పందించి విచారణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు....

# అవార్డులు అందుకోబోతున్న అవార్డు గ్రహీతలు కు సమాచారం

**పాపిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 09**
**రైల్వే కోడూరు నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు**





ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలం పెద్ద ఊరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ప్రాంగణం నందు అవార్డులు అందుకోబోతున్న అవార్డు గ్రహీతలకు ప్రత్యేక సమాచారం

2011సంవత్సరమునుండి ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం స్థాపించి ఎన్నో రకాల కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ

ఎంతోమంది మహిళలకు టైలరింగ్ కుట్టు మిషన్లు ఉచితంగా అందించి

ఎంతోమంది పేద కుటుంబాల వారికి ఆర్థిక సహాయం అందించి ఎంతోమంది పేద కుటుంబాల మహిళల వివాహ సామగ్రి నిత్యవసర సరుకులు నగదు సహాయం అందజేస్తూ ఎన్నో కుటుంబాలలో కుటుంబ పెద్ద మంచానికి పరిమితమైన కుటుంబానికి జీవనజ్యోతి సురక్ష పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తూ ఎంతోమంది పేద కుటుంబంలో కుటుంబ పెద్ద మరణిస్తే అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేస్తూ

ఎన్నో కుటుంబాలలో కుటుంబ పోషణ భారమైన కుటుంబాలకు నిత్యవసర సరుకులు విరాళంగా అందజేస్తూ ఏప్రిల్ 14న జీవనజ్యోతి ఆనంద నిలయం ప్రభుత్వ అధికారుల చేతులు మీదుగా ప్రారంభం చేసి ఎంతోమంది ఆకలి తీరుస్తూ ఎన్నో రకాల సేవా కార్యక్రమాల ప్రారంభం వార్షికోత్సవం సందర్భంగా

డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ సేవా పురస్కార అవార్డులు మరియు స్వామి వివేకానంద జాతీయ సేవా పురస్కార అవార్డులు ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు అందిస్తున్న వారికి ఎన్నో రకాల కళాకారులకు ఎన్నో రకాల ప్రభుత్వ ఉద్యోగులకు ప్రైవేటు ఉద్యోగులకు అవార్డులు ప్రధానం చేయుటకు భారత ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ పెద్దల ద్వారా ఎన్నో అవార్డులు అందుకున్న ప్రముఖులు వారి చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేయుటకు జీవనజ్యోతి ఆనంద నిలయం

సందర్భనకు అవార్డుల ప్రధానం చేయుటకు వస్తున్న అతిరథ మహారథులకు ప్రత్యేక ఆహ్వానం జీవనజ్యోతి ఆనంద నిలయం ఓ ప్రత్యేక ప్రకటన ద్వారా తెలియజేస్తు

అవార్డు గ్రహీతలు అందరూ వారి పాస్పోర్ట్ సైజ్ ఫోటో మరియు వారి బయోడేటా క్రింది ఫోన్ నెంబర్ కు 10-04-2026 మధ్యాహ్నం రెండు గంటల లోపల పంపించాలని ప్రత్యేక సమాచారం ద్వారా తెలిపారు

# ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

## అంబేద్కర్ సేవలు ప్రపంచానికి మార్గదర్శకం మేయర్ మూడ్ గణేష్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 9:**

భారత రాజ్యాంగ శిల్పి, మహానుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, కొత్తగూడెం మేయర్ మూడు గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సుజాతనగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మూడు గణేష్ మాట్లాడుతూ భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశంలో సామాజిక సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్యం స్థాపనలో ఆయన పాత్ర అపారమని అన్నారు. అంబేద్కర్ లేకపోతే నేను కార్పొరేషన్ మేయర్‌గా ఎన్నికయ్యేవాడిని కానని, ఆయన కల్పించిన రాజ్యాంగ హక్కుల వల్లే సామాన్య ప్రజలకు అవకాశాలులభిస్తున్నాయిఅని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు.

అంబేద్కర్ కేవలం భారతదేశానికే కాకుండా, ప్రపంచానికి మార్గదర్శకుడని, ఆయన ఆలోచనలు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందాయని చెప్పారు. ఆయనను ఒక గొప్ప మానవతావాది, ప్రపంచ మేధావిగా అభివర్ణిస్తూ, ప్రతి భారతీయుడు ఆయన సిద్ధాంతాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అంబేద్కర్ వాది కత్తి బాలకృష్ణ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను



గ్రామీణ స్థాయిలో విస్తరించడం తమ బాధ్యత అని తెలిపారు. సమాజంలో ఇంకా ఉన్న అసమానతలను తొలగించడానికి యువత ముందుకు రావాలని సూచించారు. అంబేద్కర్ జయంతిని కేవలం ఉత్సవంగా కాకుండా, ఒక ఉద్యమంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

రైతు సంఘం నాయకులు నల్లగోపు పుల్లయ్య మాట్లాడుతూ, అంబేద్కర్ రైతులకు ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తుచేశారు. రైతుల హక్కుల కోసం ఆయన చేసినపోరాటంస్ఫూర్తిదాయకమని అన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు ఊడుగుల శ్రీకాంత్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచనలు సమాజంలో సమానత్వం సాధించడానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. బీసీ సంఘం జిల్లా నాయకులు జక్కుల ఫాల్గుణ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలోనే సమాజం ముందుకు సాగాలని సూచించారు.

మాదిగ ఐక్య వేదిక సుజాతనగర్ మండల అధ్యక్షుడు వేల్పుల భాస్కర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఇంటికి చేర్చడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, యువతలో అవగాహన పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ అనంతరం, జయంతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన కార్యక్రమాలపై చర్చించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, ర్యాలీలు, సేవాకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమాల ద్వారా అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోవిస్తృతంగాప్రచారంచేయాలని నిర్ణయించారు. సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛలను నెలకొల్పడానికి అంబేద్కర్ చూపిన మార్గం శాశ్వతమని, ఆయన ఆలోచనలు ప్రతి తరానికి మార్గదర్శకమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.

# వర్ధినేడి బసవరాజుకి నివాళులర్పించిన మండల వైసిపి శ్రేణులు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 9 ద్వారకాతిరుమల.**




ద్వారకాతిరుమల వసంత నగర్ కాలనీలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు వర్ధినేడి బసవరాజు ఇటీవలే స్వర్గస్తులయ్యారు. గురువారం ద్వారకాతిరుమల మండలం వైసిపి నాయకులందరూ కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులను , పెద్దిరాజును పరామర్శించి ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు.

కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు బొండాడ వెంకన్న బాబు,ద్వారకాతిరుమల టౌన్ ప్రెసిడెంట్ అచ్యుత ఏసుబాబు ,ఎంపీటీసీ 1 రుద్ర శివాజీ, కొల్లి సుబ్బారావు,ఉక్కుర్తి వెంకటరావు ,చిలుకూరి చంద్రశేఖర్, చేన్నూరి రామకృష్ణ. పోనమాలు ఉమామహేశ్వరరావు,బొండాడ సాత్విక రావు,తాడేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేటర్లు గృహ గణన సర్వే పై 3 రోజులు శిక్షణ తహసిల్దార్ సాయిరాజు



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 09,**

ఏలూరు జిల్లా, పోలవరం మండలంలో నిర్వహించనున్న గృహ గణన 2027 సర్వే కు సంబంధించి ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు, పోలవరం తహసిల్దార్ సాయిరాజు తెలిపారు. పోలవరం మండలం వెలుగు కార్యాలయంలో గురువారం తహసిల్దార్ సాయిరాజు అధ్యక్షతన మొదటి రోజు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులకు మాస్టర్ ట్రైనర్లుగా ఉప్పే మహా లక్ష్మయ్య ,మూర్తి పాల్గొని ఎన్యూమరేటర్లు , సూపర్వైజర్లకు డిజిటల్ పరికరాల వాడకంపై, మొబైల్ యాప్, డేటా ఎంట్రీ, వాటిపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి సర్వేపై అవగాహన కల్పించారు.. అనంతరం తహసిల్దార్ సాయిరాజు మాట్లాడుతూ గృహ గణన 2027 సర్వే గురించి ఏప్రిల్ 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఎన్యూమరేటర్లు , సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు, మే ఒకటో తేదీ నుంచి మే 31 వ తేదీ వరకు గృహ గణన 2027 సర్వే నిర్వహించడం జరుగుతుందని ఆ సమయంలో సర్వే కోసం మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లు , సూపర్వైజర్లకు ప్రజలు సహకరించి వారు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వాలని సూచించారు ..సేకరించిన డేటాను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఎన్యూమరేటర్లు సూచించారు. దేశంలోనే తొలిసారిగా గృహ జనగణన ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో సర్వే జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కంభంపాటి శ్రీనివాసరావు ఏఎస్ఓ నవత, ట్రైనర్లు ఉప్పెలక్ష్మయ్య, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏలకు పే స్కేలు జీతాలు,అమలు చేసి, అర్హత కలిగిన వారికి వీఆర్వో, రికార్డ్ అసిస్టెంట్ పదవులకు వన్‌టైం సెటిల్మెంట్ ద్వారా ప్రమోషన్లు ఇవ్వాలి.

- సిఐటియు ఆధ్వర్యంలో కుకునూరు తహశీల్దార్‌కు వినతిపత్రం.
- ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్.
- సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్



**కుకునూరు ,జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 9:**

గ్రామ రెవెన్యూ సహాయకులకు మినిమం పే స్కేల్ అమలు చేసి ప్రమోషన్లు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కుకునూరు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 19,359 మంది వీఆర్ఏలు రెవెన్యూ వ్యవస్థలో దిగువ స్థాయిలో పనిచేస్తూ ప్రజలకు నిత్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తక్కువ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2018లో అప్పటి ప్రభుత్వం వేతనాలను రూ.6,500 నుండి రూ.10,500లకు పెంచి, డిఏ కూడా ఇచ్చినప్పటికీ, అనంతరం వచ్చిన ప్రభుత్వం వేతనాలను పెంచకపోగా డిఏను కూడాఉపసంహరించి రికవరీ చేయడం వీఆర్ఏలపై అన్యాయమన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతైనా వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా గత 22 నెలలుగా ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని విమర్శించారు. వీఆర్ఏలు పార్ట్‌టైం ఉద్యోగులైనా రాత్రింబగళ్లు తేడా లేకుండా పనిచేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా నైట్ వాచ్మెన్, అటెండర్ డ్యూటీలు వేయడం, రీ సర్వే పేరుతో ఇతర ప్రాంతాలకు పంపించడం వల్ల అదనపు పని భారం పెరిగిందన్నారు.

ఈ పనులకు తగిన టిఏ, డిఏలు ఇవ్వకపోవడంతో వీఆర్ఏల కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఎనిమిదేళ్లుగా జీతాలు పెరగకపోవడంతో జీవన వ్యయం పెరిగి పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేస్తున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇప్పటికీ అమలు చేయకపోవడం విచారకరమన్నారు.

చదువుకున్న వీఆర్ఏలు వీఆర్వో ప్రమోషన్ల కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ప్రధాన డిమాండ్లలో భాగంగా వీఆర్ఏలకు వెంటనే పే స్కేలు జీతాలు అమలు చేయడం, అర్హత కలిగిన వారికి వీఆర్వో, రికార్డ్ అసిస్టెంట్ పదవులకు వన్‌టైం సెటిల్మెంట్ ద్వారా ప్రమోషన్లు ఇవ్వడం, ఏళ్ల తరబడి నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించడం, అటెండర్ మరియు నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటాను పెంచడం, అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల పట్ల న్యాయమైన కోర్కెలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు,వీఆర్ఏ యూనియన్ కార్యదర్శి కురాకుల మోహన్ రావు, వి.ఆర్.ఏలుభూక్యచందు,ఇరకంరాజు,మధు,శ్రీనాద్, మారుతి,సిఐటియు నాయకులు పాల్గొన్నారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram